ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 10, అక్టోబర్ 2022 16 పేజీలు

## ఘనంగా శబరి స్మృతి యాత్ర

-ఆకట్టుకున్న ఆదివాసీ గిరిజనుల కొమ్ము నృత్యం



16లో...

# మచ్చ తెస్తున్న.. బంధువులు

తలవంపులు తలెత్తుతాయన్న సందేహాలు

ఎమ్మెల్యే నాయకత్వంపై సన్నగిల్లుతోన్న నమ్మకం

బంధువుల పెత్తనంపై టీఆర్ఎస్ శ్రేణుల్లో అసంతృప్తి



**చంద్రుగొండ, ప్రభాతవార్త :** ప్రస్తుతం రాజకీయం అత్యంత ఖరీదుతో కూడుకున్న వ్యవహారం. ఇదే సమయంలో రాజకీయంగా ఒక్కసారి కొంత అధికారం అందిందంటే... ఇక వారి స్థాయి ఎక్కడికో వెళ్లిపోతుంది. గత కొన్నేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే అనే హోదా మోస్ట్ గ్లామరస్, మోస్ట్ పవర్‌ఫుల్‌గా ఉంది. ఎమ్మెల్యే కావడమంటే మాటలు కాని వ్యవహారంగా మారింది. ఆ హోదాకు ఎదిగిన వారు కారణజన్ములు అనేంత స్థాయికి చేరిందా స్థాయి. ఇక ఎమ్మెల్యేగా నెగ్గిన వ్యక్తే కాదు, వారి ఇంట్లోని వారు కూడా ఒక రేంజ్ పొజిషన్లలో ఉన్నట్టే.

2లో...

16లో...



# జేబులో దెయ్యం

శరీరంపై రేడియేషన్ తీవ్ర ప్రభావం

ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం

జాగ్రత్తలే మేలంటున్న వైద్యులు

**ఖమ్మం, ప్రభాతవార్త :** స్మార్ట్ ఫోన్ల వినియోగం ప్రజల జీవితంలో సర్వసాధారణమైపోయింది. ఒకప్పుడు మనిషికి కంటి నిండా నిద్ర కడుపు నిండితే చాలనుకునే వారు. కానీ ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా మారుతున్నాయి. ఆహారం లేకుండా ఉంటారేమో కానీ సెల్‌ఫోన్ లేకుండా ప్రస్తుతం ప్రజలు ఉండలేని పరిస్థితి. బ్యాటరీ అయిపోయినా.. డాటా అయిపోయినా.. తెగ ఆందోళన చెందుతూ ఏదో కోల్పోయినట్లు హడావుడి చెందుతారు. అయితే స్మార్ట్ ఫోన్‌వల్ల వచ్చే లాభాలే కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నట్లు వైద్యులు, నిపుణులు అధ్యయనాల్లో వెల్లడవుతున్నాయి.

2వ పేజీలో...



# చావనైనా చస్తాం..

## పోడును మాత్రం వదలం

అవసరమైతే మాపై కాల్పులు జరపండి

గూడురు గుట్టల్లో ఫారెస్ట్, గిరిజనుల మధ్య ఉద్రిక్తత



9 లో..

## 'గురుకులం'లో చోరులపై ..

# చర్యలేవి..?

బియ్యం మాయం ఘటనపై నో యాక్షన్

విచారణలోనే పూర్తి జాప్యం ?

ప్రధానాచార్యుడి కనుసన్నల్లోనే విచారణ?

విచారణ పేరుతో కాలయాపన చేస్తున్న అధికారులు

మొద్దునిద్రలో అధికారులు

**పాల్వంచ, ప్రభాతవార్త:** 'గురుకులం'లో చోరులెక్కువైపోయారు. పిల్లలకు అందాల్సిన సన్నబియ్యం నల్లబజార్‌కు తరలిపోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. అయినా ఇంటి దొంగని ఈశ్వరుడైనా పట్టలేడని మన పెద్దోళ్లు ఊరికనే అన్నారు. అది వారు కళ్లారా చూసి.. అనుభవించారు కాబట్టే అలాంటి మాటలు చెప్పగలిగారు. అది ఇప్పుడు నిజమేనని మనం కూడా తెలుసుకుంటున్నాం. ఎందుకంటే గురుకులంలో బియ్యం మాయమైన సంఘటన జరిగిన నెల రోజులు దాటినా ఇప్పటి వరకు బాధ్యులపై ఉన్నతాధికారులు




2 లో..



16లో...

## రామయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి మాధవీదేవి



16లో...

# హరిత లక్ష్యం అభాసుపాలు

-నాటకుండా వదిలేసిన హరితహారం మొక్కలు

-కుప్పలు తెప్పలుగా పడేసిన వైనం

-అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమా..?

## మచ్చ తెస్తోన్న బంధువులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎమ్మెల్యే భార్య, ఎమ్మెల్యే పిల్లలే కాదు... ఎమ్మెల్యే తమ్ముడు... చెల్లెలు, మరదలు, అన్న, వదిన, ఇలా ఎమ్మెల్యేకు అతి సమీప బంధువులతో మొదలుపెడితే... ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బంధువులు, ఎమ్మెల్యే ఇంటి పేరుతో ఉన్న వారు కూడా కాలర్ ఎగరేసే పరిస్థితి ఉంది. ఎమ్మెల్యేతో వారి పరిచయం ఎంత, బంధుత్వం ఎంత... అనేది పక్కన పెడితే ఎమ్మెల్యే పేరుతో వీరు కూడా ఒక ఆట ఆడగలిగే పరిస్థితి అయితే ఇప్పుడు అశ్వారావుపేట నియోజకవర్గంలో నెలకొంది. ఇలా మోస్ట్ గ్లామరస్ వృత్తి అయిన రాజకీయంలో.. ఎమ్మెల్యేతో బంధుత్వం, స్నేహం అంతే స్థాయి గ్మాలర్... మరీ ఈ గ్లామర్‌ను ఎవరైనా కేవలం తమ ఆనందం కోసమో... తాము గర్వించడం కోసమో... తాము ఎమ్మెల్యేకు దగ్గరి వారమని చెప్పుకునే వరకే వాడితే అదో లెక్క... నలుగురిలో గౌరవం పొందడం వరకే ఎమ్మెల్యే బంధువులు, స్నేహితులు చెలామణి అయితే ఎవరికీ నష్టంకాదు. అయితే వీరే ఎమ్మెల్యేలుగా చెలామణి కావడమే ఆశ్చర్యానికి గురి చేసే అంశం. నియోజకవర్గంలోవీరు రకరకాల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ ఉంటారు. వీరే ఎమ్మెల్యేలు అనేంత స్థాయిలో హడావిడి ఉంటుంది. ఇలాంటి రాజకీయం సర్వత్రా చర్చకు దారి తీస్తూ ఉంటుంది. ప్రత్యేకించి నియోజకవర్గంలో ఇలాంటి షాడో ఎమ్మెల్యేల హడావుడి ప్రత్యేక చర్చగా మొదలై పెదవి విరుపుల వరకు వెళ్తూ ఉంటోంది. ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇలాంటి వ్యవహారాలు కొన్ని ఉన్నాయి. పేరుకు మాత్రమే 'నలగామ రాజు పెత్తనం అంతా నాగమ్మదే' అన్నట్లుగా అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే పరిస్థితి నెలకొంది. పేరుకు మాత్రమే ఎమ్మెల్యే పెత్తనమంతా బంధువులదే. ఎమ్మెల్యేకు తగినట్లు సరిపోతుందన్నట్లు నియోజకవర్గ నాయకులు చర్చించుకుంటున్నారు. మచ్చలేని నిరాడంబర జీవితానికి మచ్చ తీసుకొచ్చేలా వారీ తీరు తెన్నులు తెలుపుతున్నాయి. అశ్వారావుపేట ఎమ్మెల్యే నియోజకవర్గంపై అధికారమంతా తన బంధువులకే అప్పజెప్పినట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయి. అది నిజమే అనడానికి తన బంధువులే నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో తిరుగుతున్న క్రమంలో ఆ పార్టీ నాయకులు వారిని సార్... సార్ అంటూ భజన చేయడం, వారి వెంట ఫాలోయింగ్ చూస్తే... వారితో సెల్ఫీలు దిగుతూ సోషల్ మీడియాలో, వాట్సాప్ గ్రూపుల్లో పెట్టిన పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. ఉదాహరణకు చంద్రుగొండలో వారం రోజుల క్రితం రావికంపాడు గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే బంధువులు రాక కోసం గ్రామంలో భారీగా ఫ్లెక్సీలు వెలిశాయి. ఎమ్మెల్యే బంధువులు రావడరంతో మండలంలోని నాయకులు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. అంతటితో ఆగకుండా ఉప్పొంగిన ప్రేమను చూపించుకోవడానికో..బడాయి అనిపించుకోవడానికి కొందరు నాయకులు శాలువాలతో సత్కరించారు. మరికొంతమంది నాయకులైతే ఇంకొక అడుగు ముందుకేసి అచ్చం ఎమ్మెల్యేకి స్వాగతం పలికినట్లుగానే స్వాగతం పలుకుతూ వివిధ బహుమతులతో పాటు మొక్కలు సైతం బహుకరిస్తూ ఫోటోలకు ఫోజులివ్వడం సర్వత్రా చర్చనీయాంశమైంది. గ్రామాల్లో రోడ్లపై నడుచుకుంటూ వెళ్తున్న ఎమ్మెల్యే బంధువులకు ఇరువైపులా మండల నాయకులు ఫాలోయింగ్ చూసిన జనం ఏంటి మన ఎమ్మెల్యే ఏమైనా మారాడా అనుకునే స్థాయిలో ఆశ్చర్యపోయే విధంగా హడావిడి చేశారు. మరికొద్ది నెలల్లో రెండో విడత దళితబంధు నూతనంగా గిరిజన బంధు కాలనీ ఇండ్లు విడుదల కానుంది. అందుకు ముందుగానే మండల నాయకులు ఎవరి స్థాయిలో వారు ఎమ్మెల్యే బంధువులకు దగ్గరయ్యే విధంగా పోటీ పడుతున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేతో పని కావాలంటే ముందు బంధువులనే కలవాలి.. వీరితోనే సెటిల్ చేసుకోవాలి... వారు ఓకే అన్న వారికే ఎమ్మెల్యే వారు మాట ఇస్తారు... అంతే తప్ప నేరుగా ఎమ్మెల్యేను కలిసినా ఎలాంటి ఉపయోగం లేదన్నట్లు పరిస్థితులు అనుకూలంగా బంధువులు మలుచుకున్నారంటే ఎమ్మెల్యే చేతకాని తనానికి నిదర్శనమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఎమ్మెల్యే మీద నమ్మకం లేక... బంధువులు నచ్చక చేసిన పనులకు బిల్లులు కోసమైనా కొంతకాలం నటించక తప్పదన్నట్లుగా నాయకులు వ్యవహరిస్తున్నారు. బండరాయి కింద చెయ్యి ఇరికితే మెల్లగా తీసినట్లుగా బిల్లులు ఆమోదం పొందడం కోసం అనుచరులుగా కొనసాగుతున్నారు. అందుకు ఉదాహరణ శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ దమ్మపేట మండలంలో జరిగిన కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఫోన్‌లో ఆహ్వానించారు. ఇందుకు ముఖ్య నాయకుడితో మండల నాయకులు బదిలిస్తూ విందు భోజనానికి రాలేక పోతున్నందుకు మన్నించండని కోరారు. ఎన్నికల నాటికి మీవెంటే ఉంటామని, మీ గెలుపు కోసం పని చేస్తామని, అంత వరకు ఓపిక పట్టాలని ఎమ్మెల్యేపై అసంతృప్తితో ఉన్న నాయకులు తెలిపినట్టు విశ్వసనీయ సమాచారం. మరికొద్ది నెలల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో రెండో విడత దళిబంధు నూతనంగా ప్రవేశపెడుతోన్న గిరిజన బందుతో పాటు కాలనీ ఇళ్లను విడుదల చేయబోతున్నారు. అవి పొందాలన్నా... ఇప్పటి వరకు చేసిన వర్కులకు బిల్లులు రావాలన్నా... కొంతకాలం వేచి ఉండాలని కోరడం గమనార్హం. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి నియోజకవర్గంలో తనే ఎమ్మెల్యే అని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే బంధువుల ఆగడాలు నాయకులకు నచ్చక నియోజకవర్గ పార్టీ నాయకులందరూ అసంతృప్తితో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారనే తప్ప మనస్ఫూర్తిగా పార్టీ కోసం పార్టీ కార్యక్రమాలు ఎవరు చేయరని తెలుస్తోంది. ఇదిలా ఉంటే పక్క నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే తనయుడు చేసిన పనులకు తండ్రికి తలవొంపులు తెచ్చిన విధంగానే ఈ నియోజకవర్గంలో కూడా జరుగుతుందా అని పార్టీ ముఖ్య నాయకులు చర్చించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కంటే చేతులు కాలకముందే బంధువుల పెత్తనానికి ఫుల్‌స్టాఫ్ పెట్టాల్సిన సమయం వచ్చిందని పలువురి అభిప్రాయం. తానే నియోజకవర్గంలో ఎమ్మెల్యే అని తెలుసుకొని నాయకులందర్ని కలుపుకొని గ్రూపుల్లేకుండా ఒకే తాటిపై అందర్ని తీసుకొచ్చి పార్టీని ముందుకు తీసుకుపోవాలని ఆ పార్టీ నాయకులు బహిరంగంగా అనుకోవడం గమనార్హం.

## జేబులో దెయ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ మధ్యకాలంలో స్మార్ట్‌ఫోన్లలో గేమింగ్ వ్యసనం కూడా చాలా పెరిగింది. గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఇది ఎంత ప్రాణాంతకమో కూడా నిరూపితమైంది. ఇవన్నీ కాకుండా ఎవరూ పట్టించుకోని ఇంకో సర్వసాధారణ విషయం రేడియేషన్ ఎఫెక్ట్. మొబైల్ రేడియేషన్‌తో పాటు టవర్ రేడియేషన్ ఆరోగ్యంపై తీవ్ర చూపిస్తోంది.

ఒక డివైజ్‌తో మరొక డివైజ్‌ను అనుసంధానించాలంటే నెట్‌వర్క్ చాలా అవసరం. మొబైల్ ఫోన్ల వినియోగంలో నెట్‌వర్క్ టవర్లు కూడా అంతే అవసరం. మొబైల్ ఫోన్ల నెట్‌వర్క్ కోసం టెలికాం కంపెనీలు పలుప్రాంతాల్లో అవసరాన్ని బట్టి టవర్లను ఏర్పాటు చేస్తుంటాయి. నెట్‌వర్క్స్ విషయంలో రేడియేషన్ టవర్, మొబైల్ నుంచి వస్తుంది. వినియోగదారులు మొబైల్ నెట్‌వర్క్ టవర్ రేడియేషన్‌ను చెక్ చేసే చాన్స్ లేదు. కానీ మొబైల్‌ఫోన్‌లో మాత్రం రేడియేషన్ చెక్ చేసుకునే అవకాశముంది. చేస్తుంది. టవర్ రేడియేషన్ ప్రత్యక్షంగా ఉండకపోయి నప్పటికీ శరరీంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మొబైల్ ఫోన్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటే రేడియేషన్ ప్రభావం రెండింతలు ఉంటుంది. వివిధ రకాల కంపెనీల మొబైల్ ఫోన్లు ప్రత్యేకమైన తరంగాలను విడుదల చేయడం కారణంగా సాధారణ జీవితానికి హానికరంగా మారి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. మొబైల్ రేడియేషన్ కారణంగా మానసిక కుంగుదలతో పాటు ఎన్నో ప్రాణాంతక వ్యాధులు కూడా వచ్చే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ ఫోన్ రేడియేషన్ చెక్ చేయాలనుకుంటే మొబైల్ నుంచి" స్టార్‌యాష్07 యాష్" నంబర్ డయల్ చేయాల్సి ఉంటుంది. ఈ నెంబర్‌ను డయల్ చేసిన తర్వాత మొబైల్ స్క్రీన్‌పై హెడ్, బాడీకి సంబంధించిన రేడియేషన్ స్థాయిని చూపిస్తుంది.

### రేడియేషన్‌తో ఆరోగ్య సమస్యలు:

మొబైల్ రేడియేషన్ బ్రెయిన్ క్యాన్సర్, కంటి సమస్యలు, ఒత్తిడి, న్యూరోడెజెనరేటివ్ సమస్యలు, హార్ట్ ఎటాక్, సంతానోత్పత్తి, వినికిడి వంటి సమస్యలకు కారణం అవుతుంది. ఎయిమ్స్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) చేసిన ఒక అధ్యయనంలో మొబైల్ రేడియేషన్ అనేది.. ఒక వ్యక్తి చెవిటి ఇంకా నపుంసకత్వానికి కూడా కారణం అవుతుందని పేర్కొంది. స్యార్ ప్రకారం ఏదైనా స్మార్ట్ ఫోన్, ట్యాబ్లెట్ లేదా ఇతర స్మార్ట్ డివైజ్ రేడియేషన్‌లో కిలో గ్రాముకు 1.6 వాట్స్‌కు మించి ఉండకూడదని నిబంధనలున్నాయి. ఈ నియమం శరీరం నుంచి డివైజ్ 10ఎంఎం దూరానికి కూడా వర్తిస్తుంది. ఫోన్‌లో మాట్లాడడం లేదా జేబులో పెట్టుకునే మొబైల్ రేడియేషన్ పరిమితి మించి ఉన్నట్లయితే అది ఆరోగ్యానికి ప్రమాదకరంగా గుర్తించాల్సి ఉంటుంది. ఫోన్ ఎస్సెన్స్ వ్యాల్యూ కిలోకు 1.6 వాట్స్ మించి ఉంటే వెంటనే ఫోన్‌ను మార్చాల్సి ఉంటుందని లేకపోతే ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### నివారణ ఒక్కటే మార్గం :

టెక్నాలజీ నిపుణుల సూచనల మేరకు ఏదైనా డివైజ్ పూర్తిగా రేడియేషన్ మినహాయింపు ఉండదు. రేడియేషన్ ఎఫెక్ట్ కొంతమేరకే నివారించవచ్చు. మొబైల్ ఫోన్ చార్జింగ్ పెట్టినప్పుడు మాట్లాడితే మొబైల్ రేడియేషన్ 10 రెట్లు పెరిగే అవకాశముంది. మొబైల్ నెట్‌వర్క్ సిగ్నల్ తక్కువగా ఉన్నప్పుడు, బ్యాటరీ తక్కువగా ఉన్నట్లయితే వీలైనంత మొబైల్‌లో మాట్లాడకపోవడమే ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. హెడ్‌ఫోన్స్ ఉపయోగిస్తే శరీరంపై రేడియేషన్ ప్రభావం కొంతమేర తగ్గుతుందని వైద్యులు, టెక్నాలజీ నిపుణులు సూచిస్తున్నారు.

## 'గురుకులం'లో చోరులపై చర్యలేవి.?

చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది... ఇంకెన్నాళ్లా విచారణ పేరుతో కాలయాపన చేస్తారంటూ ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో ఎక్కువ శాతం మంది పిల్లలు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన వారే ఉంటారు. ఎందుకంటే మారుమూల గ్రామాల్లో నిరుపేదలైన తల్లిదండ్రులు రోజువారీ కూలీ చేసుకొని తమ కుటుంబ పోషణ చేస్తారు. చాలా మంది పిల్లలు పాఠశాలలు దూరంగా ఉండటంతో, లేక తమ కుటుంబ పరిస్థితి బాగోలేకపోవడంతో వసతి గృహాల్లో చేరి విద్యనభ్యసిస్తుంటారు. ప్రతీ ఒక్కరికీ మంచి ఆహారం అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ సర్కార్ వసతి గృహాల్లో సన్నబియ్యంతో భోజనం అందిస్తోంది. అయితే ఇదే అదునుగా భావిస్తున్న కొందరు అధికారులు ఆ సన్నబియ్యాన్ని నల్లబజార్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా గోప్యంగా జరుగుతున్నా గుట్టురట్టైతే అసలు సూత్రధారులెవరు, పాత్రధారులెవరు... ఇంత దర్జాగా తరలించడానికి కారణాలు ఏమిటో అన్ని బహిర్గతం అవుతాయి. పాల్వంచలోని గురుకుల బాలుర కళాశాలలో ప్రిన్సిపాల్ కనుసన్నల్లో సన్నబియ్యం బయటికి తరలించిన సంఘటనపై అధికారులు విచారణ చేపట్టారు. అయితే ఈ విచారణ నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. కానీ ఉన్నతాధికారులు మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు. ప్రస్తుత పరిణామాలను బట్టి చర్యలు శూన్యమేనా.? అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**– బియ్యం మాయంలో హస్తం ఆయనదే.?**

గురుకులంలో బియ్యం మాయం చేసిన సంఘటనలో హస్తం ఎవరిదో అధికారుల విచారణలో తేటతెల్లమైనా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఎవరైనా రేషన్ బియ్యం తరలించినా, అక్రమ రవాణా చేసినా పక్కా సమాచారంతో పట్టుకొని వెంటనే శాఖాపరంగా చర్యలు తీసుకునే అధికారులు... రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన గురుకులం బియ్యం సంఘటనపై ఎందుకు ఇంత జాప్యం చేస్తున్నారో తెలియడం లేదు. బియ్యం మాయం చేస్తున్న సంఘటనపై అసలు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని, అసలు చర్యలు తీసుకుంటారో లేదోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దొంగ వచ్చాడంటే తన చేతికి ఏది అందితే అది ఎత్తుకెళ్తాడు... ఒకసారి వచ్చిన వాడు మరోసారి కూడా వచ్చే ఛాన్స్ ఉంటుంది... కానీ తనకు లాభం లేకపోతే దొంగతనం కూడా చేయడు అన్నది ఎంత వాస్తవమో... బియ్యం మాయం చేసిన వారు బియ్యంతోనే సరిపెట్టుకోకుండా ఇంకేమైనా అమ్ముకుంటున్నారా... కేవలం బియ్యం అమ్ముకుంటున్నారనే విషయాన్ని బహిర్గతం చేసి అసలు విషయాన్ని బయటికి రాకుండా చూస్తున్నారా అన్నట్లు అనుమానాలు లేకపోలేదు.

**– గురుకులానికి ఉన్నతాధికారి లేరా..?**

గురుకుల కళాశాలల నిర్వహణ ఎవరి చేతిలో ఉంది... అసలు ఉన్నతాధికారి ఉన్నారా... ఉంటే పాల్వంచలో ఇంత మోసం జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఉంటే విచారణ జరిపిన విషయాలను బహిర్గతం చేయాలి. కానీ అలాంటివేమీ చేయకుండానే గోప్యంగా వచ్చి విచారణ చేసి ప్రధానాచార్యుడు ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి ఏమీ జరగలేదని రాసుకొని వెళ్లిపోతున్నారా... అదే అయిఉంటుందని, లేకపోతే సుమారు 20 రోజులు కావస్తున్నా చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఎవరైనా ఉంటే వారు ఇకనైనా కళ్లు తెరిచి నిజాన్ని గుర్తించాలని, అసలు గురుకులంలో పందికొక్కుల్లా మారి అన్నింటిని మాయం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గురుకులానికి విచారణకు వచ్చిన చీఫ్ విజిలెన్స్ అధికారి హుస్సేన్‌ను వివరణ కోరగా... విచారణకు రావడం జరిగిందని, విలేఖరులను అడ్డుకున్న విషయం నాకు తెలియదు. నేను మాత్రం రండి అని చెప్పాను కానీ... అక్కడ ఏం జరిగిందో ఏమో కానీ విలేఖరులు మాత్రం రాలేదు. నాకు ఏ విషయం తెలియదు. ఒక్క పత్రిక విలేఖరిని అనుమతించారనే విషయం గురించి అయితే నాకు తెలియదు. లోపల విషయాలు ఏమీ తెలియవు. ఇంకెన్నాళ్లు విచారణ పేరుతో కాలం వెళ్లదీస్తారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.



### ఆందోళనను విరమించండి

# సమస్యలకు సానుకూల పరిష్కారం

## సీపీఐ నాయకులకు ఎమ్మెల్యే కందాళ విజ్ఞప్తి

*ఖమ్మం (రూరల్), ప్రభాతవార్త :*

ఖమ్మం రూరల్ సీఐని బదిలీ చేయాలని సీపీఐ సోమవారం తలపెట్టిన ఆందోళనను విరమించాలని పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి సీపీఐ నాయకులకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ ప్రతిపాధించిన పలు సమస్యలకు సానుకూల పరిష్కారం త్వరలోనే చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ సీఐ సీపీఐ నాయకుల పట్ల, పార్టీ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. అందుకు సంబంధించి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామన్నారు. రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ, తెలంగాణ రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రమాదకరంగా పరిణమించిన బీజేపీ పార్టీని నిలువరించేందుకు సీపీఐతో కలిసి పయనించాలని పార్టీ అధినేత కేసీఆర్ కూడా సూచించారని ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో సీపీఐ, టీఆర్ఎస్ మద్య స్దానికంగా చిన్న చిన్న అభిప్రాయ బేదాలు ఏవి ఉన్ననూ త్వరలోనే పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకుంటామన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర నాయకులు బ్యాగం హేమంతరావుతో పాటు సీపీఐ కార్యకర్తలపై నమోదైన కేసుల విషయంలో



కూడా ప్రభుత్వం త్వరితగతిన తగు నిర్ణయం తీసుకుంటుందని ఉపేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శాంతి భద్రతలు, భవిష్యత్తు రాజకీయ కర్తవ్యాలను దృష్టిలో ఉంచుకొని ఆందోళన విరమించాలని సీపీఐ నాయకులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విజ్ఞపత్తి చేశారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే



*మరిపెడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

ప్రతి క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడినవారు గెలుపు కొరకు కృషి చేయాలని దంటకుంట తండ సర్పంచ్ భరత్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వీరారం శివారు దంటకుంట తండ గ్రామ పంచాయితీలో మండల స్థాయి కబడ్డి, క్రెడిట్ టోర్నమెంటును నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 15 వేల రూపాయలు కలిగిన షీల్డు, రెండవ బహుమతిగా 10 వేల రూపాయలు కలిగిన షీల్డు, మూడవ బహుమతిగా 5 వేల రూపాయలు కలిగిన షీల్డులను ఆయన చేతుల మీదుగా అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో క్రీడాకారులకు దేహదారు ధ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ నాయక్, వెంకన్న, రాజు, మంగి, శ్రీనివాస్, గణేష్, నరేష్, చరణ్, కళ్యాణ్, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం వర్ధంతి వేడుకలు



*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

గిరిజన ఆదివాసి గోండు ప్రజల విముక్తి కోసం జల్‌జంగల్ జమీన్ నినాదంతో మా అడవిలో మా రాజ్యం, మా గూడెంలో మా రాజ్యం అంటూ గోండు జాతి, కోయ జాతిని చైతన్యపరచడంలో ప్రధాన భూమిక పోషించిన ఆదివాసి ముద్దుబిడ్డ కొమురం భీం వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఏటిగడ్డ తండ వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్ మాట్లాడుతూ బడుగు జీవుల ఆర్థికాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించడంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తి కొమురం భీం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పర్తి శ్రీధర్, లింగాల వీరభద్రం, శంకర్ నాయక్, రవి, బానోత్ పీట్ల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

అనేక సంవత్సరాల నుండి జిల్లాలో పోడు చేసుకొని జీవిస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కౌలురైతులకు గుర్తింపు కార్డులు, రైతు ఋణసాయం అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుణిగంటి రాజన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు చట్టాలకు వ్యతిరేకంగా జిల్లాలో రైతాంగ సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడం జరగుతుందని, ఈ నెల 15,16 తేదీలలో కేసముద్రం మండలంలో జరిగే తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగ్య నాయక్, ప్రభాకర్ రెడ్డి, వెంకట్రాములు, ఉమ, వెంకట్ రెడ్డి, దుడ్డెల రామ్మూర్తి, వెంకన్న, నగేష్, కర్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేగువేరా 55వ వర్ధంతి వేడుకలు

*మహబూబాబాద్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు వికాస్ మరియు కోశాధికారి బయ్యా సాయిప్రియ చేగువేరా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలకులపై ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజనీరింగ్ విద్యలను అభ్యసించి ఆరనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో కాస్ట్రోతో పాల్గొని క్యూబాలో మంత్రి పదవిని అధిరోహించారు. బొలివియా దేశ స్వాతంత్ర్యం కోసం మంత్రి పదవిని సైతం వదులుకొని అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారని కొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగదెబ్బతో 1967 అక్టోబర్ 9న చంపడం జరిగిందని, ఆయన మృతదేహం వద్దకు వెళ్లి చూడడానికి కూడా అమెరికా సైన్యానికి చెమటలు పట్టాయని, అంతటి పోరాట చరిత్ర కలిగిన వ్యక్తి చేగువేరా అని, అసమానతలు లేని సమాజం కోసం పోరాడిన విప్లవ వీరుడని, ఆయన స్ఫూర్తితో విద్య, వ్యతిరేక విధానాలపై దేశంలో ఉన్న అసమానతలపై, ఆకలి లేని, పేదరికం లేని, అత్యాచారం లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హర్షం బిందు, ఇందు, వరుణ్, నందు, సాయి, రేవంత్ రెడ్డి, అఖిల్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మతిస్థిమితం లేని వృద్ధుని ఆత్మహత్య

*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*

పురుగు మందు సేవించి వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు ఎస్సై అన్నం కిరణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి....ఇమ్మడి సర్వయ్య (68) గత కొంత కాలంగా అనారోగ్యంతో పాటు మతిస్థిమితం లేక బాధపడుతున్నాడు. ఈ క్రమంలో జీవితం మీద విరక్తి చెంది పురుగు మందు సేవించి 3రోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని కుమారుడు ఇమ్మడి రాములు స్ధానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## సీపీఐ ఆందోళన వాయిదా: పోటు ప్రసాద్

*ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త :*

ఖమ్మం రూరల్ సిఐని బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ సోమవారం తలపెట్టిన ఆందోళనకు తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడొక ప్రకటనలో తెలిపారు. సీపీఐ డిమాండ్స్‌పై తగిన పరిష్కారం చూపుతామని సీపీఐ రాష్ట్ర నాయకత్వంతో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం చర్చించి, హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర నాయకత్వం, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా నాయకత్వానికి ఇచ్చిన హామీ, పోలీసు ఉన్నతాధికారుల విజ్ఞప్తి మేరకు ఆందోళనను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పోటు ప్రసాద్ తెలిపారు. సీపీఐ నాయకులు, కార్యకర్తలపై నమోదు చేసిన కేసుల విషయంలోను పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం లాల్యాతండా శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... ఏన్కూరు మండలం తిమ్మారావుపేట నుంచి ముచ్చర్ల వైపు ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై ద్విచక్ర వాహనంపై ప్రయాణీస్తున్న గోపాలకృష్ణ ఎదురుగా వస్తున్న ఎద్దును తప్పించబోయి ఢీ కొనడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన అతన్ని స్ధానికులు చికిత్స నిమిత్తం 108 ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



*మహబూబాబాద్, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

ముస్లీం సోదరులు ఎంతో ఆరాధ్య దైవంగా భావించే మిలాద్ ఉన్ నబీ మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలను ఆదివారం ముస్లీం మత పెద్దలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధులలో ర్యాలీని నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి. ఫరీద్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ముస్లీం మత పెద్దలు ఎండీ అరుణ్, అసద్, ఖలీల్, సయ్యద్ రిజ్వి, హైమద్, యూసుఫ్, రెహమాన్, పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

*నెల్లికుదురు, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

బొమ్మరాతి శైలజ ఇటీవల మృతి చెందగా 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి నర్సింహులపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న మిత్ర బృందం ఆదివారం ఆమె నివాసంలో కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు.




## తెల్లం ధర్మయ్య మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

### -డా.తెల్లం వెంకట్రావు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని గంగోలు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెల్లం ధర్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం జరిగిన దశదిన కర్మకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు పాల్గొని ధర్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ధర్మయ్య ఎనలేని కృషి చేశాడని ఆయన అన్నారు. దుమ్ముగూడెం మండలం రైతు బంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్ బాబు, ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పూజారి సూర్యచంద్రరావు, సర్పంచ్‌లు మడకం చంద్రశేఖర్, తెల్లం రామకృష్ణ, వర్సా శివరామకృష్ణ, నాయకులు కొడిమి శ్రీను, జగిడి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు అధికారంతోనే సమన్యాయం -బిఎస్పీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బహుజనులకు అధికారం వస్తేనే సమన్యాయం జరుగుతుందని బహుజన సమాజ్ పార్టీ మండల కన్వీనర్ సరియం భీమ్ అన్నారు. బిఎస్పీ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షిరాం వర్ధంతి సందర్భంగా సీతానగరం గ్రామంలో కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సరియం భీమ్ మాట్లాడుతూ .. బిఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షిరాం అంబేద్కర్ రచించిన కులనిర్మూలన గ్రంథం ద్వారా ఆకర్షితుడై ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఒక దళిత మహిళను నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసిన గొప్ప నాయకులు కాన్షిరాం అని తెలిపారు. బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కాన్షిరాం కలలు కన్న రాజ్యాన్ని నిర్మించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆ పార్టీ మండల కార్యదర్శి కొప్పుల నారాయణ, సీతానగరం సెక్టార్ నాయకులు జనగం వంశీ, మిర్యాల వెంకటేష్, ఈటె గణేష్, జుట్టు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

*భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాల పల్లి జిల్లా కేంద్రంలోని సుబాస్ కాలనీ రామాలయంలో ఆదివారం వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి బోయ పట్టణ కమిటీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి పూజించారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ కుల సంఘం పట్టణ కమిటీ అద్యక్షుడు మేకల కనకే మాట్లాడుతూ వాల్మీకి మహరి ష రామాయణం రచించిన గొప్ప ఆదికవి అని కోనియాడారు. గంగయ్య, మండల రాంబాబు, మీనుగు రవికృష ణ, పెండ్యాల రాజు, బొడ్డు వినోద్‌కుమార్, గుజ్జుల శ్రీను

# సారపాకలో ఘనంగా కాన్షీరామ్ వర్ధంతి

*సారపాక ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఐటీసీ కంపెనీ సమీపంలోని గాంధీనగర్‌లోని బీఎస్పి కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 16వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు బూర్గుల కరుణాకర్ స్వేరో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కేవి.రమణ పాల్గొని బహుజన సమాజానికి కాన్షీరామ్ చేసిన సేవలను కొనియాడారు. ఓట్లు మావి.. సీట్లు మీవా..? ఇకపై చెల్లదు ఇక చెల్లదు-ఓట్లు మావి సీట్లు కూడా మావే .. అనే నినాదంతో అశేష జనావళిని ఏకం చేసి బహుజన రాజ్యాన్ని సాధించిన గొప్ప మార్గదర్శకుడని, ఆయన చూపిన రాజకీయ మార్గాన్ని అనుసరించి బహుజన సమాజ్ పార్టీని ఆధర్శంగా తీసుకొని భారతదేశంలో ఆర్‌ఎల్‌డి, ఎల్‌జేపి, ఎన్‌సిపి, జేడియు, సమాజ్ వాది పార్టీ తదితర ఎన్నో




రాజకీయపార్టీలు పురుడు పోసుకుని రాజ్యాధికారాన్ని దక్కించుకున్నాయని ఈ సందర్భంగా ప్రస్తావించారు. డాక్టర్ బాబా సాహెబ్, అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని అమలులో చూపిన బహుజన వర్గాల ఆదర్శ నాయకుడు మాన్యవర్ కాన్షిరాం అన్నారు. మాన్యవర్ కాన్షిరాంజీ చూపిన మార్గంలో బహుజన వర్గాలు ఆత్మగౌరవంతో ఏకమై రాజ్యాధికారం దిశగా పయనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు, మండల మహిళా కన్వీనర్ సరోజ, మహిళా నాయకులు సుశీల, శిరీష, భువనేశ్వరి, అనసూర్య, మని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీం వర్ధంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరంభీం 82వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు ఏటీఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయబాబులు కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టి వారిపై పోరాటం చేసిన ఘనచరిత్ర కొమరంభీంకు దక్కిందని, కొమ్మురం పోరాటాల ద్వారా ఆదివాసీలకు వేల ఎకరాల భూములుదక్కాయని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తెల్లం భీమరాజు, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, సోయం హనుమంతరావు, బి.పరమేశ్వరరావు, కొర్సం రవి, టి.లక్ష్మీపతి, ఎస్.రామారావు, చిట్టి ఆదితర నాయికులు పొల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు కరాటే ఉపయోగపడుతుంది

### -మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్

*ఖిలావరంగల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త*

విద్యార్థులలో ఆత్మ స్థైర్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిటీలోని గాంధీ నగర్ అస్సీసీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కిజామి, మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోమార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ అండ్ గ్రౌడింస్ సెమీర్‌లో విద్యార్థులకు దరసా హాలీడేస్ గాను ట్రైనింగ్ క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీల్స్ కాలనీ సీఐ శ్రీనివాస్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ నరేష్, మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ధన్ రాజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మ రక్షణకు శరీర ధృడత్వానికి కరాటే శిక్షణ ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం కరాటే పోటీలలో గెలిచిన విద్యార్థులకు షీల్డ్‌తోపాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ మున్నా, లీనా, సన్నీ, స్టూడెంట్స్ నిహారిక, పవన్, విశాల్, పూజ, ఇంద్ర అమూల్య తదితరులున్నారు.




## రజకులకు అండగా పంట శ్రీనివాసరెడ్డి

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో రజకులు నిర్మిస్తున్న చాకలి ఐలమ్మ భవన నిర్మాణానికి పంట శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం అందించాడు. పంట శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాదు నగరంలో స్థిరపడి పుట్టిన ఊరిని... పెరిగిన గ్రామాన్ని మర్చిపోకుండా స్నేహబావంతో ఎంతో కలిసి చదువుకున్న తోటి విద్యార్థుల అభ్యర్థన మేరకు ఆయన విరాళంగా మొదట ఐలమ్మ భవన నిర్మాణానికి బోరును వేయించగా ఆ బోర్ కూడా దేవుడు చల్లని దీవెనలతో విజయవంతంగా అధిక జలాలు పడటంతో అదే బోరికి ఆయన మోటర్‌ను కూడా ఏరానపటు చేశారు. ఈ క్రమంలో రజకులు పాలేరు నియోజకవర్గ స్థాయిలో వివిధ పార్టీల నాయకులను విరాళాలను కోరగా ఆర్థిక సాయం అందించారు. ఈ క్రమంలో భవన నిర్మాణానికి స్లాప్ చేయడానికి కొంత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని ఇబ్బంది పడుతున్న రజక ప్రజాసంఘం వారు పంట శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగాఆయన వెంటనే స్పందించి 200 సిమెంట్ కట్లలు అందించారు. దీంతో సోమవారం చాకలి ఐలమ్మ భవనానికి స్లాప్ వేస్తున్నారని ప్రజల సంఘం నాయకులు పసలాది ముత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు పసలాది ముతనతయ్య, గోకినపల్లి సత్యం, పసలాదిమస్తాన్,తదితరులు భవననిర్మాణానికి సహకారం అందించిన పాలేరు ఎమ్మెల్యే కంధాళ ఉపేందర్‌రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ జిల్లా టీఆర్ఎస్ అద్యక్షులు తాత మధు, సీపీఎం నాయకులు కాంపాటి బాబురావు, తాత మనోజ్ చౌదరిలు విరాళాలు అందించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి పని పైసల కోసం ఎదురుచూపు

### నెలలు గడుస్తున్నా ఖాతాల్లో జమ కాని పైసలు

*నడికూడ,ప్రభాతవార్త:*

కరువు పని పైసల కోసం ఉపాది కూలీలు ఎదురుచూస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించే ఉద్యేశంతో కేంద్ర ప్రభుత్వం ఉపాది హామీ పథకం ప్రవేశపెట్టింది.గ్రామాల్లోనే జాబ్ కార్డు ఉన్న వారికి సంవత్సరంలో 100 రోజులు పని కల్పించి వెంటనే సంబందిత కూలీ ఖాతాలో వారు చేసిన పనికి రోజుల వారిగా డబ్బులు జమ చేయాల్సి ఉండగా నెలలు గడుస్తున్నా ఉపాది కూలీల ఖాతాలో డబ్బులు జమ కాలేదు.నడికూడ మండలంలోని గ్రామాల్లో పని చేసిన ఉపాది కూలీలు చేసిన పనికి పైసల కోసం ఎదురుచూస్తున్నారు.సంబందిత అదికారుల చుట్టు తిరుగుతున్నారు.మండల కేంద్రానికి చెందిన పలువురు ఉపాది కూలీలు తమకు ఇంత వరకు కరువు పైసలు పడ్తలేవని అధికారులు అడిగినా ఎలాంటి సమాదానం లేదని తమ భాదను వెల్లడిస్తున్నారు.

# టీఆర్ఎస్‌లో వర్గ పోరుతో విసుగు చెందే కాంగ్రెస్‌లో చేరికలు

మధిర, అక్టోబర్ 9, ప్రభాతవార్త :

వంగవీడు గ్రామ టీఆర్ఎస్ పార్టీలో ఉన్న వర్గ పోరుతో విసుగు చెంది ఆ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారని, దళిత బంధు ఇప్పిస్తామని తాము ఎవ్వరిని ప్రలోభపెట్టి చేరికలను ప్రోత్సహించలేదని మండల కాంగ్రెస్ అద్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన సభ్యులతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూరంశెట్టి మాట్లాడుతూ.... నియోజకవర్గంలో ప్రతి నరగామంలో తెరాస నాయకులు ఒంటెద్దు పోకడలు వర్గ పోరుతో విసుగు చెంది ఆ ఆ పార్టీ అభిమానులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ వైపు వచ్చేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో, దేశంలో సుస్థిరమైన పాలన అందించేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని ప్రజల్లో మరోమారు విశ్వాసాన్ని పొంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని సూరంశెట్టి పేర్కొన్నారు. తెరాస నాయకులు ఇతర పార్టీలపై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఒత్తిడిలకు



రాజకీయ ప్రలోభాలకు గురిచేసే విధంగా వ్యవహరించే చర్యలను ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఐలూరు సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్ మదర్, హరిబాబు, దారా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్వోఎఫ్ఆర్ సర్వేను పరిశీలించిన జడ్పీ సీఈవో అప్పారావు

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ తండాలో నిర్వహిస్తున్న ఆర్వోఎఫ్ఆర్ సర్వేను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వింజం వెంకట అప్పారావు ఆదివారం వరిశీలించారు. కాలినడకన, క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. సర్వేను వేగవంతంగా, సమగ్రంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సూపరిండెంట్ పసుమర్తి వెంకట సత్యనారాయణ



గుప్తా, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, సర్పంచ్ జర్పుల రామారావు, పంచాయితీ కార్యదర్శి హట్కర్ పార్వతి, రైతులు రాందాస్, శ్రీను, కేవులియా, శంకర్, హనుమ, ఫారెస్ట్



అధికారులు, పంచాయితీ సిబ్బంది వర్ల ఇసాక్, వీరు జర్పుల దశరద్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా కాన్షీరాం వర్ధంతి వేడుకలు

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షీరాం 16వ, వర్ధంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన కామేపల్లి లో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బహుజనులు ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని బిఎస్‌పి ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు చిలుముల



శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మానుకొండ ఆనందరావు ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజన సమాజానికి కాన్షీరాం చేసిన సేవలను కొనియాడారు. ఓట్లు మావి... సీట్లు మీ వా ఇకపై చెల్లదు అనే నినాదంతో అశేష జన వాహినిని ఏకం చేసి బహుజన రాజ్యాన్ని సాధించిన గొప్ప దార్శనికుడు కాన్షీరాం అన్నారు. కాన్షీరాం ఆశయ సాధనకు బహుజనులు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. గత ఏడాది కంటే ఈ ఏడాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఇల్లందు నియోజకవర్గఅధ్యక్షులు బాదావత్ ప్రతాప్ పిలుపు మేరకు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి కాన్షీరాం సేవలను కొనియాడారు.

# స్మశానవాటిక కబ్జా చేసిన అధికార పార్టీ నాయకులు

నర్సంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పట్టణంలోని వడ్డె కాలని సర్వాపురంకు చెందిన స్మశాన వాటిక కబ్జాకు గురైందని ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు ఇంఛార్జ్ ఆలకుంట నాగులు ఆధ్వర్యంలో కబ్జాకు గురైన స్మశానవాటికలు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాల బాదితులతో ఆదివారం సందర్శించారు. ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్మశాన వాటికను సందరచ్శించి టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ



వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో వడ్డెర కాలని సర్వాపురంకు చెందిన గత 80 నుంచి 100 ఏళ్ల పూర్వం నుంచి ఉన్న స్మశాన వాటిక స్థలం కొందరు వ్యక్తుల వల్ల కబ్జాకు గురవుతుంది. వార్డుకు సంబందించిన అన్ని కుల సంఘాలకు బాధ్యుల ఆరోపణలు నిజమేనని కావాలనే కొందరు అధికార పార్టీ వ్యక్తులు భూముల విలువ పెరిగిందని దూరదృష్టితో స్మశాన వాటికను రియల్‌ఎస్టేట్ దందాగా మార్చుకొని విక్రయిస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్, అధికారులు చొరవ తీసుకొని వెంటనే కబ్జాదారులను గుర్తించి స్థలాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమ ఆర్, ములుకల వినోద సాంబయ్య, కిసాన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న, పట్టణ ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి

చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండంలోని జల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం బియ్యం పంపిణి చేపట్టారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మంచాల సుధాకర్ మంచాల మధు తల్లి అయినటువంటి మంచాల లక్ష్మి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు బాలునాయక్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షులు అంబాల రవి, యువజన కాంగ్రెస్



ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, వీంభద్రు, గాదె కర్ణాకర్, బోడ కిషన్, బెల్లి రాజు, బాబు, భూక్య సం తోష్, భద్రు, తది తరులు పాల్గొన్నారు.

# చేగువేరా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి : రాకేష్

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:



అర్జెంటీనా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, మేధావి, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్దాంతకుడు, క్యూబన్ విప్లవంలో ప్రముఖ వ్యక్తి చేగువేరా 55వ, వర్ధంతిని కామేపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేగువేరా చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వీ రాకేష్ మాట్లాడుతూ....తిరుగుబాటు పై చెదరని సంతకం దోపిడి వ్యవస్థ పై తిరుగుబాటు బావుటా నేటి తరానికి విప్లవ నినాదం అంతిమంగా అసమానతలు, అన్యాయాలు లేని సమాజాన్ని ఆకాంక్షించిన దిక్కారస్వరం చేగువేరా అని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రోజురోజుకు విద్వేశాలను రెచ్చగొడుతూ దళితులపై మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చేగువేరా స్పూర్తితో ఉద్యమించాలని యువతకు



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్, చరణ్, అజయ్, మనోజ్, పండు బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌రెడ్డికి ఘనంగా సన్మానం

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:

పాత లింగాల గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇల్లందు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డిని గరిడేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భట్టు రాంజీ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న ,ఏఐబిఎస్ఎస్ తెలంగాణ సంస్కృతిక శాఖ కార్యదర్శి భట్టు నాగేశ్వర్‌రావులు ఆదివారం శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. టీపీసీసీ సభ్యులుగా నియామకం కావడంతో గోపాల్‌రెడ్డిని వారు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గోపాల్‌రెడ్డి నియామకంను హరిశిస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ నెల 23 నుంచి తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న జోడో యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీనియర్ నాయకులు భట్టు రాంజీనాయక్ కు కాంగ్రెస్ పార్టీలో, పీసీసీ లో సముచిత స్దానం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. భట్టు సోదరుల సేవలను పార్టీ గుర్తించడమే కాకుండా వారికి అండగా ఉంటుందని గోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. అనతికాలంలోనే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, , టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డిలను కలవడం జరుగుతుందన్నారు.

# చెగువేరాను ఆదర్శంగా తీసుకోవాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పోరాట పంతాను ఎంచుకొని ఎంతో మందికి మార్గదర్శకుడిగా నిలిచిన చెగువేరాను ఆదర్శంగా తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ప్రపంచ విప్లవకారుడు చెగువేరా 55వ వర్ధంతిని వేడుకలను స్మరించుకున్నారు. రమేష్ మాట్లాడుతూ చెగువేరా ప్రపంచంలో అగ్ర రాజ్యాలను గడ గడ లాడించారన్నారు.




## ర్యాలీలో పాల్గొన్న యెర్రా కామేష్

పాల్వంచ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:



ఈద్ మిలాద్ ఉన్ నభీ ర్యాలీలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాల్వంచలో జరిగిన శాంతిర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, అనీల్ పాల్గొన్నారు.

## పొన్నెకంటికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాములు నాయక్

జూలూరుపాడు, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:

మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు పొన్నెకంటి వీరభద్రం ప్రథమ వర్ధంతి కార్యమ్రంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పొన్నకంటి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్యా సోనీ, సర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, సహకార సంఘం చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, చౌడం నరసింహారావు, నున్న రంగారావులు పాల్గొన్నారు.

## మిలాదున్నబీ ర్యాలీలో పాల్గొన్న కామేష్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:




ఈద్ మిలాద్ ఉన్నబీ ర్యాలీలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొన్నారు. ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనలతో స్ఫూర్తి పొందాలన్నారు. కరుణ, సమానం, ఐక్యత, సామరస్యం లాంటి ప్రవక్త బోధనలు ప్రజలందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, వంశీ, పవన్ కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు సన్మానం

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆదివారం భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ రామక్రిష్ణ, ఎస్ఐ స్వప్నలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు కటకం జనార్ధన్, నాయకులు దుండ్ర మల్లేష్, దేవర ముత్తు పాల్గొన్నారు.

## సినీ కార్మికుల వేతనాలు పెంపు హర్షణీయం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:

సినీ కార్మికుల వేతనాలు 30 శాతం పెంచాలంటూ మూడేళ్లుగా పోరాడుతున్న సినీ కార్మికులకు ఆదివారం నాడు అధికారికంగా వేతనాలు పెంచుతున్నామని సినీ టెక్నీషియన్ యూనియన్ మెంబర్ గద్దల రమేష్ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... గత కొంతకాలంగా సినీ కార్మికులు 30 శాతం వేతనాలు పెంచాలని సమ్మె చేసిన సినీ కార్మికులందరికీ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఇకముందు సినీ కార్మికులు ఏకధీటుగా నడవాలని అందరూ కూడా ఇలానే ఐక్యమతగా ముందుకుసాగాలని అన్నారు. అందరూ కూడా ఇలానే ఐక్యతగా ముందుకు



సాగాలని అన్నారు. సినీ కార్మికులు సమ్మె చేస్తున్న తరుణంలో అధైర్యపడొద్దని అన్నారు.

## గ్రామీణ క్రీడలే పట్టుకొమ్మలు

-కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

-సబ్ డివిజన్ పరిధిలో ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభం

కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

గ్రామీణ క్రీడలే పట్టుకొమ్మలని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం కాటారం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లను కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిలో నూతనోత్తేజాన్ని నింపారు. ఈసందర్భంగా డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..యువత పెడదారిన పడకుండా



సన్మార్గాలను ఎన్నుకొని మంచి భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని అన్నారు. అదేవిధంగా విద్యతో పాటు క్రీడలు మంచి గుర్తింపునిస్తాయని తద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాటారం, కాళేశ్వరం, కొయ్యూర్, పలిమెల ఎస్ఐలు శ్రీనివాస్, సుధాకర్, లక్ష్మన్ రావు, సత్యనారాయణ, అరుణ్, పోలీస్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.



## రేపాకలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

రేగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని రేపాక గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జిల్లా ఉపాధ్యక్షులు మండల ధనపాల్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో భాగంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయ సనాతన ధార్మిక స్థాపన మహర్షి వాల్మీకి ద్వారా జరిగిందని, ఆయన జీవితం ఆదర్శనీయమన్నారు. ధర్మం, సత్యం, సోదరభావం, ప్రజాపాలన



రామాయణంలో కండ్లకు కట్టినట్లుగా కనిపిస్తాయని దానికి కారణం వాల్మీకినేనని అన్నారు. వాల్మీకి బోయ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో కులపెద్దలు గుల్ల నర్సయ్య, కుర్రే గంగయ్య, సర్పంచ్ పొనగంటి తిరుపతి, ఎంపిటీసీ వెంగళ సుజాత-నర్సయ్య, ఉపసర్పంచ్ గుల్ల తిరుపతి, కొండాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, వాల్మీకి యూత్ నాయకులు, గుల్ల రాజేందర్, మండల రవి, మీనుగు శివ, గుల్ల హరికిషన్, మండల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిసిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాటారపు రాకేష్

-ఉత్తర్వులు జారీ చేసిన సింపల్ రాథోడ్

కాటారం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర స్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహించినట్లు తెలిపారు. ఈసమావేశానికి అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. జిల్లాల వారిగా చేసిన కార్యక్రమాలపై భవిష్యత్ కార్యచరణపై చర్చించారు. ఈసమావేశంలో తెలంగాణ వినియోగదారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాటారపు రాకేష్ గౌడ్‌ను ఎన్నుకుని




నియామకపు పత్రాన్ని నేషనల్ కన్స్యూమర్ ఫోరం అధ్యక్షురాలు సింపల్ రాథోడ్ చేతుల మీదుగా అందజేశారు. నియామకంపై రాకేష్ మాట్లాడుతూ..వినియోగదారుల హక్కులకై, సామాన్య ప్రజలను నిలువు దోపిడి చేస్తున్న వ్యాపార వాణిజ్య రంగాల వ్యాపారస్థులను గుర్తించి, కల్తీపై పోరాటం కొనసాగిస్తామని, వినియోగదారుల రక్షణ చట్టంపై జిల్లాలోని అన్ని మండలాల, గ్రామాల వారీగా అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించి, వినియోగదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నమ్మకంతో తనకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినా నేషన్ కన్స్యూమర్ ఫోరం అధ్యక్షురాలు సింపల్ రాథోడ్‌కి, నియామకానికి కృషి చేసిన అంబు రాథోడ్‌కు, జిల్లా అధ్యక్షురాలు గడ్డం సృజనలకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## హథీరాం సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త

హథీరాం సేవా సంఘం పట్టణంలోని బానోతు వీధి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అద్యక్షుడుగా బానోతు జుమ్మునాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోతు సమ్మయ్య, గౌరవ అద్యక్షుడుగా బానోతు రాజునాయక్, బానోతు సోమ్లానాయక్, ఉపాద్యక్షుడుగా పోరిక కరణ్‌సింగ్, బూక్య సారమ్మ, కోశాధికారిగా బానోతు రాజునాయక్, గౌరవ సలహాదారులుగా బానోతు సేవానాయక్, బానోతు బాలు నాయక్, ప్రచార కార్యదర్శిగా బానోతు రాజేందర్, సహాయ కార్యదర్శిగా బాబురావు, బూక్యకల్పన ఎన్నికయ్యారు.

# మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ర్యాలీ



**కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:** జిల్లాలో మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా అహెలే సునతుల్‌వ జమాత్ కమిటీ ఆద్వర్యంలో కొత్తగూడెం రామాంజనేయ కాలనీలోని గౌసియా మజీద్ నుంచి మసీద్ ఏ బైతుల్లా కమిటీ ఆధ్వర్యంలో పాతడిపో సెంటర్‌లోని మసీద్ ఏ బైతుల్లా వరకు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ రజాక్, అన్వర్‌పాషా, యూసుఫ్, హుస్సేన్‌ఖాన్, అమీర్ ఖాద్రీ, గౌసుద్దీన్, యాకూబ్ ఖాద్రీ, యాఖుబుద్దీన్, సాధిక్‌పాషా, మోయిన్, ఖాజాబాబా, జాహెద్, గరీబ్ నవాబ్ మదార్సా ప్రిన్సిపల్ షహుద్ రజా, అస్లాం తదితరులు పాల్గొన్నారు.




## అన్ని మతాల గమ్యం ఒక్కటే

**కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్య భావాలను పెంపొందించడమే అన్ని మతాల లక్ష్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని రామాటాకీస్ రోడ్ బర్లిప్టిట్ ఏరియా మజీద్‌లో ఆదివారం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిష´న్‌నరు ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, బొర్రా కేశవరావు, పిడుగు శ్రీనివాస్, రజనీకుమార్, రవి, కాళీ పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో వాల్మీకి జయంతి

**కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



సింగరేని కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని ఆదివారం నిర్వహించారు. జీఎం జక్కుల రమేష్ ఆదేశాల మేరకు డీజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోపు కుమార్, మూర్తి, సాగర్, చిరంజీవి, శారద, రమాకాంత్, శ్రీనివాస్, జాన్ ప్రకాష్, రమేష్, లక్ష్మణ్, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



బహుజన ఉద్యమ సిద్దాంత కర్త, రాజకీయ వ్యూహకర్త, బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతిని పురస్కరించుకొని పాల్వంచ పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే, అంబేద్కర్ సిద్దాంతాలను సైకిల్ మీద తిరుగుతూ ప్రచారం చేస్తూ బహుజనులలో ఓటు చైతన్యాన్ని పెంచేందుకు వారు తమ ఓటు తమకే వేసుకుఏందుకు ఓటును అమ్ముకోకుండా ఉండేందుకు వారిలో చైతన్యం తీసుకువచ్చేందుకు విస్త్రతంగా ప్రచారం చేశారని అన్నారు. కొత్తగూడెం అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోల మల్లిక, మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, అనీల్, కుమారి పాల్గొన్నారు.

## కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం ఉక్కు సంకల్పం

**పాల్వంచ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



జాతీయ రాజకీయాల్లోకి సీఎంకేసీఆర్ వెళ్లడం ఉక్కు సంకల్పమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ రాజకీయాల్లో అడుగుపెట్టి దేశ రాజకీయాల్లోకి మార్పు చేద్దామనే సీఎం కేసీఆర్ సంకల్పం ఎంతో గొప్పదని, దేశ రాజకీయాల్లోకి ఆయన వెళ్లడాన్ని హర్షిస్తూ ఆదివారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మంతపురి రాజుగౌడ్, పూసల విశ్వనాథం, ఎంపీపీ మార్గం గురవయ్య, మైనేని వెంకటేశ్వరరావు, సామా జనార్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ భూక్యా శంకర్, సర్పంచ్‌లు భూక్యా రమేష్, కొమరం రాణి, మార్గం అంకయ్య, సామా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 5,6 దశల్లో వాల్మీకి జయంతి

**పాల్వంచ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల్లో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కేటీపీఎస్ 5,6 దశల సీఈ కమతం రవీందర్ కుమార్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్ఈలు మోక్షవీర్, అనీల్‌కుమార్, డీఈ ఫసియుద్దీన్, ఎస్పీఎఫ్ ఎస్సై శ్రీనివాస్‌లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 5,6 దశల ఇంజనీర్లు, కార్మికులు, ఆర్టిజన్లు, మహిళా ఉద్యోగులు, అకౌంట్స్ స్టాఫ్, ఎస్పీఎఫ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రవక్త జననం సర్వమానవాళికి శుభోదయం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



సాటిమానవుల పట్ల దయచూపని వ్యక్తిపై ఏ దైవం కూడా దయచూ పదని గౌతంపూర్ మసీదే కౌసర్ అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. శనివారం రాత్రి మండల పరిధిలోని గౌతంపూర్ మసీదులో మిలాదున్నదిని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మౌలానా రహిమత్ హుస్సేన్ రజ్వీ మాట్లాడుతూ... విశ్వప్రవక్త ప్రవచనాలు సర్వమానవాళి జీవన శైలికి హితోపదేశాలని ఆయన జీవనమార్గం మనందరికీ ఆదర్శప్రాయమని ఆయన బోధనలను జీవితసారంగా అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం, దిలావర్‌ఖాన్, సిరాజ్, తాహేర్ అలిబేగ్ రాహర్వాషా, ఫరీద్, అక్బర్, అన్వర్, అక్రం, సోనూభాయ్, ఆజార్, వసీం, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చుంచుపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**




మండలంలోని విద్యానగర్‌కాలనీలో ఉన్న శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. పౌర్ణమి ప్రముఖ్త శ్రీ సుదర్శన హవనం ఉదయం9 గంటలకు ప్రారంభమైంది. 11.30 గంటలకు పూర్ణాహుతి వేద పారాయణం, మహాకుంభ ప్రోక్షణ, తీర్ధ ప్రసాదగోష్టి, ఇత్యారి కైంకర్యములు జరిగాయి. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 19వ తేదీన ఆలయంలో శ్రీ లక్ష్మీనారాయణ కల్యాణం జరగనుందని చెప్పారు.

## ఎంపీడీవో కార్యాలయంలో వాల్మీకి జయంతి

**చుంచుపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతిని నిర్వహించారు. ఎంపీపీ బాదావత్ శాంతి, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావులు పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీటీసీ కూసన వీరభద్రం, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ఖయ్యూం, కనకరాజు, అంబిక, రాము తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఛాలీసా పారాయణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం క్లబ్‌లో హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హనుమాన్ చాలీసా పారాయణంను జ్యోతిప్రజ్వలన చేసి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, రంగాకిరణ్, రామచంద్రారావు, పలివెల సాంబశివరావు, నాగ సీతారాములు, హనుమాన్ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



# పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా

**మండలంలో గుట్టుగా గుడుంబా తయారీ**

**గుట్టు చప్పుడు కాకుండా అమ్మకాలు**

**గుడుంబా మూలాలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ**



**కరకగూడెం,ప్రభాతవార్త:**

మండలంలోని పలు గ్రామాల్లో మళ్లీ గుడుంబా గుప్పు మంటోంది.కొన్నేళ్లుగా స్తబ్ధతగా ఉన్న నాటు సారా తయారీ మళ్లీ పుంజుకుంటుంది. గుడుంబా తయారీ దారులు గుట్టు చప్పుడు కాకుండా తయారు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగటంతో పేద,మధ్య తరగతి ప్రజలు నాటు సారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన అధికారులు సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో గుడుంబా తయారు చేస్తున్నవాళ్లకు రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలు అమలు చేసింది.అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గతంలో తయారీ దారుల నుంచి గుడుంబా పట్టుకొని కేసులు కూడా నమోదు చేశారు.

**జోరుగా నాటు సారా తయారీ**

మండలంలో నాటుసారా తయారీ జోరుగా సాగుతోంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండటంతో పేద, మధ్య తరగతి వార్గాలకు చెందిన వారు తక్కువ ధరల్లో లబించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లోను సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని వివిధ ప్రాంతాల్లో సారా విచ్చల విడిగా తయారు అవుతుంది.గుట్టు చప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రావాణా చేస్తున్నారు. కరకగూడెం మండలంలో అనంతారం, గొల్లగూడెం, కొత్తగూడెం, చొప్పాల ,తుమ్మలగూడెం, శ్రీరంగాపురం, గాంధీనగరం, కలవలనాగారం, తదితర గ్రామాల్లోని అటవీ ప్రాంతాల్లో విచ్చల విడిగా తయారు అవుతుంది. ద్విచక్రవాహనాలపై ఇతర గ్రామాలు,పట్టణాలకు సరఫరా చేస్తున్నారు.కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్ద ఎత్తున తయారు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.



**గుడుంబా పై నిఘా కరువు**

మండలంలో నిషేధిత గుడుంబా పై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేక పోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించక పోవడంతో విచ్చల విడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు అగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.గుట్టుగా తయారు చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు.కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వర్షా కాలం సీజన్ కావడంతో పంటచేన్ల వద్ద గుట్టుగా తయారు చేస్తున్నారు.అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు గ్రామాలపై దాడులు నిర్వ హించి సారా అమ్మేవారినివెతుకుతున్నారు. మూ లాలను వెతకకుండా ఎక్కడో ఒక చోట దాడులు నిర్వహిస్తున్నారు. సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**మణుగూరు ఎస్సై బి.పురుషోత్తం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆక్టోబర్9:**



ప్రతి ఒక్కరు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మణుగూరు ఎస్సై బి.పురుషోత్తం అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. అనంతరం అక్కడి ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు అరికట్టేందుకు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవరం ఎంతైనా ఉందన్నారు. గతంలో దొంగలు ఇళ్లలో చొరబడి ధనం దోచుకువెళ్లేవారని, ప్రస్తుతం మోసగాళ్లు, సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. ఎవరూ కూడా సైబర్ నేరాల భారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై అన్ని కాలనీలు, గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఏరియా వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బాడీబిల్డింగ్ పోటీలు ప్రారంభం

**కొత్తగూడెం స్పోర్ట్స్, అక్టోబర్ 9 – ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ ఆధ్వర్యంలో ఇంటర్ ఏరియా వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీలు ఆదివారం ప్రారంభించారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఈ పోటీలను స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ అజయ్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు ప్రారంభించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపు కుమార్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజశేఖర్‌రావు, భీముడు, లిక్కి చంద్రశేఖర్, రాజు, చిరంజీవి, రమాకాంత్, పవన్, కప్పల శ్రీనివాస్, మల్లికార్జున్, కార్పోరేట్ స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాంలక్ష్మణ్, సాగర్‌లు పాల్గొన్నారు.

## దొడ్డా శంకర్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ నామా



**సత్తుపల్లి,అక్టోబర్ 09, ప్రభాతవార్త:**

టీఆర్ఎస్ సీనియర్ నాయకులు దొడ్డా శంకర్‌రావు మాతృమూర్తి దొడ్డా లక్ష్మమ్మ ఇటీవల మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీ నామా నాగేశ్వరరావు ఆదివారం సత్తుపల్లి మండలం, బేతుపల్లి గ్రామంలోని దొడ్డా శంకర్‌రావు స్వగృహానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా దొడ్డా లక్ష్మమ్మ చిత్ర పటానికిపూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎంపీ నామా నాగేశ్వరరావు వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, జిల్లా రైతు కమిటీ చైర్మన్ నల్లమల వెంకటేశ్వరరావు డా. కూసంపూడి నర్సింహారావు, టీఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ యాగంటి శ్రీనివసరావు, డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు, సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి శ్రీవాసరెడ్డి తదితరులున్నారు.



## కుమ్మరి కులస్తులను బీసీ ఏలోకి మార్చాలి

**కుమ్మడి సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు దోమకొండ మల్లిఖార్జున్**

**ఖమ్మం, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :**

కుమ్మరి కులస్తులను బీసీ బీ నుంచి బీసీ ఏలోకి మార్చి వారి అభివృద్ధికి పాటుపడాలని కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు దోమకొండ మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని ఆ సంఘ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం జిల్లా స్థాయి అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్ట సభల్లో కుమ్మర కులస్తులకు ప్రాతినిధ్య కల్పించే విధంగా వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే ఎమ్మెల్యేలుగా అవకాశం కల్పిస్తుందో ఆ అభ్యర్థిని గెలిపించుకునేందుకు పార్టీలకు అతీతంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. అవకాశం కల్పించిన పార్టీలకు రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మరి కులస్తుల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో దరిపల్లి కిరణ్, నీల కంఠం రామారావు, అన్నవరపు వీర నారాయణ, పొరాండ్ల నెహ్రూ, దండు హుస్సేన్, బొడ్డుపల్లి వీరభద్రం, రజవరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఐటిడిఏ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త:**

పక్షి దుఃఖం చూసి జాలు వారిన శ్లోకంతో బోయవాడు మహాకవిగా రూపు దాల్చి అద్భుతమైన రామాయణ మహాకావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్ అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఆదేశానుసారం ఆదివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో మహాకవి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాల్మీకిగా స్తుతించిన కవి స్వతగా బోయవాడని, తాను నివసించే గ్రామంలో కరువు, కటకాలు సంభవించినప్పుడు తన కుటుంబాన్ని పోషించుకోవడానికి అనేక దారి దోపిడీలు చేస్తూ, సప్త ఋషులు ప్రయాణిస్తుంటే వారిని అడ్డగించడంతో వారు ఎవరి కోసం ఈ పని చేస్తున్నావని ప్రశ్నించగా తన కుటుంబన్ని పోషించుకోవడం కోసం చేస్తున్నానని బదులిచ్చాడని అన్నారు. అయితే సప్త ఋషులు నువ్వు చేసిన పాపం మీ కుటుంబ సభ్యులు మీ పాపములో భాగం పంచుకుంటారో లేదో అడగమని చెప్పగా, కుటుంబ సభ్యులు భాగం పంచుకోలేమని చెప్పడంతో మహర్షులు హితబోధ చేయడంతో పాపపు పనులు మాని రెండుసార్లు తపస్సు చేసి బ్రహ్మ దేవుని అనుగ్రహం వలన వాల్మీకిగా మారిపోయి రామాయణాన్ని 23వేల శ్లోకాలు, ఏడు ఖంగాలు దేవ నాగరిలిపితో రాసి ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి నది తీరంలో విశ్రమించి వృద్ధాప్యం వచ్చే సరికి తమిళనాడు రామేశ్వరం సముద్ర గట్టు వద్ద పాల్ మీదుగా శ్రీలంకలోకి ప్రవేశించి తన రామాయణాన్ని యుద్ధకాండతో ముగించాడన్నారు. వాల్మీకిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, ఐటీడీఏ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది వెంకటేశ్వర్లు, రమణ మూర్తి, సులోచన, శ్రీనివాస్, జూమ్ లాల్, కాంతారావు, బుజ్జి, అనూష, బుచ్చిబాబు, సత్యనారాయణ, వాలియా పాల్గొన్నారు.

# చావనైనా చస్తాం.. పోడును మాత్రం వదలం

**-అవసరమైతే మాపై కాల్పులు జరపండి**

**-గూడూరు గుట్టల్లో ఫారెస్ట్, గిరిజనుల మధ్య ఉద్రిక్తత**

**తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 9**

మేము చావనైనా చస్తాం..అవసరమైతే మీరు కాల్పులు జరపండి. ఇక్కడే చనిపోతాం, పోడు నరకకుండా ఉండలేమని భీష్మించుకోవడంతో అటవీ శాఖ అధికారులకు గిరిజనులకు మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఆదివారం వెంకటరాముడు తండాకు చెందిన గిరిజనులు సమీపంలోని అడవిలో మామిడి మొక్కలు వేసుకోవడం కోసం భూమిని చదును చేస్తుండగా విషయం తెలుసుకున్న తల్లాడ అటవీశాఖ రేంజర్ అరవింద్ సిబ్బందితో హుటాహుటిన అడవికి చేరుకుని చెట్లను నరకవద్దని ఆదేశించారు. దీంతో గిరిజనులు ఒక్కసారే మాకు జీవనాధారం ఈ అడవే అని, తాము గతంలో వివిఎస్‌లో పనిచేసామని, మేము మామిడి మొక్కలు పెంచుకోవడం కోసం భూమి శుభ్రం చేస్తున్నామని చెప్పగా రేంజర్ జోక్యం చేసుకుని అలా చేయడం తప్పని తక్షణమే చెట్లను నరకవద్దని కోరగా చావనైనా చస్తాం, అవసరమైతే చనిపోయేందుకు సిద్ధమని మీరు ఫైరింగ్ చేస్తానంటే మేము సిద్ధమే చంపితే చంపండని వారు చెట్లను నరికే పనిలో నిమగ్న మయ్యారు. ఓ దశలో అడవిలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో అటవీ శాఖ అధికారులు చేసేదేమీ లేక స్టేషన్‌కు వచ్చి ఏడుగురిపై పిర్యాదుచేయగా ఎస్ఐ పి సురేష్, వెంకట రాముడు తండా వెళ్లి ఏడుగురిని స్టేషన్‌కు తీసుక రాగా వారికి మద్దతుగా 15 మంది రావటంతో ఎస్ఐ వారిని వైరా సిఐ టి సురేష్ వద్దకు తీసుకెళ్లారు.







**చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం : సిఐ హెచ్చరిక**

అడవులను సంరక్షించాల్సిన బాధ్యత అటు అధికారులకు, ఇటు గిరిజనులకు ఉందని అత్యుత్సాహంతో అడవులను నరుకుతామంటే చట్టం చూస్తూ ఊరుకోదని వైరా సిఐ తాటిపాములు సురేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులకు గిరిజనులకు నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయన మాట్లాడుతూ అడవులు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గతంలో పోడు వ్యవసాయం చేసే గిరిజనులకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చే ప్రక్రియ చేస్తున్న తరుణంలో గిరిజనుల ముసుగులో కొందరు నరకడం సరైంది కాదని అటవీశాఖ అధికారులు కూడా పక్షపాతం లేకుండా కొంతమందిని ప్రోత్సహించి కొంతమందిపై దాడులు చేయడం సరైంది కాదని కౌన్సిలింగ్ ఇచ్చారు.



## ప్రసాద్‌ను పరామర్శించిన యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

టిఎస్‌యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి టివిఎస్ ప్రసాద్ వైరల్ ఫీవర్‌తో భద్రాచలం పట్టణంలో గల నిఖిత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి హైద్రాబాద్ నుండి బయలుదేరి టివిఎస్ ప్రసాద్‌ని పరామర్శించారు. వారి వెంట రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్, కార్యదర్శి డీ.తావుర్య, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు చలం పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ తెల్లం వెంకట్రావుతో మాట్లాడి టివిఎస్ ప్రసాద్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితి బాగుందని, ఇబ్బంది పడవలసిన అవసరం లేదని ప్రసాద్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఒక యుటిఎఫ్ కార్యకర్త కోసం హైద్రాబాద్ నుండి భద్రాచలం వచ్చి పరామర్శించడం యుటిఎఫ్ నాయకుని యొక్క బాధ్యత అని ఆయన అన్నారు. ప్రసాద్‌కు అన్నివిధాల టిఎస్‌యుటిఎఫ్ అండగా ఉండి సహాయ సహకారాలు అందజేస్తామని ప్రసాద్ కుటుంబసభ్యులకు హామీ ఇచ్చారు.



## సైకిల్‌యాత్రలో కొత్తగూడెం చేరుకున్న ఉత్తరాఖండ్ యువకుడు

**- 8 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర పూర్తి**

**కొత్తగూడెం, అక్టోబర్ 9 – ప్రభాతవార్త:**

సైకిల్ యాత్రలో భాగంగా ఉత్తరాఖండ్ యువకుడు కొత్తగూడెం చేరుకున్నాడు. నేటికి ఎనిమిది వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర పూర్తి చేశారు. నేటి యువతకు ఆదర్శంగా సదరు యువకుడు నిలుస్తున్నాడు. ఉత్తరాఖండ్‌రాష్ట్రం భాగేశ్వర్ జిల్లాకు చెందిన 21 ఏళ్ల భాస్కర్ బండారి తన స్వరాష్ట్రం నుంచి సైకిల్ యాత్ర చేస్తూ ఆది వారం నాడు జిల్లాకు చేరు కున్నాడు. జనవ రి 5వ తేదీన మొద లైన తన సైకిల్ యాత్రలో నేటికి ఎనిమిది వేల కిలో మీటర్లు ప్రయా ణించి తెలం గాణ రాష్ట్రంలోని కొత్తగూ డెంకి చేరుకున్నానని తెలిపారు. ఉత్తరాఖండ్ జిల్లా భాగేశ్వర్‌లో మొదలైన సైకిలన యాత్ర ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్ర, తెలంగాణ మీదుగా కొనసాగించిందని చెప్పారు.



# సీపీఎం క్యాడర్‌లో పెరిగిన ఉత్సాహం

**-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామం భీమవరంలో రాష్ట్ర జిల్లా నాయకుల రాకతో కదంతొక్కిన పార్టీ శ్రేణులు**

**-మారాయిగూడెం మాజీ ఉపసర్పంచ్ స్మారకస్థూపావిష్కరణకు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు**

**-సీపీయం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిన సంస్మరణ సభ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





దుమ్ముగూడెం మండలంలోని సీపీయం పార్టీ కేడర్‌లో మారాయిగూడెం మాజీ ఉపసర్పంచ్ సోయం వీరస్వామి సంస్మరణ సభ కేడర్‌కు కొత్త ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. వీరాస్వామి స్మారకస్థూపావిష్కరణకు సీపీయం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు రావడంతో సీపీయం కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున సంస్మరణ సభకు హాజరయ్యారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన దుమ్ముగూడెం మండలం భీమవరం గ్రామానికి చెందిన సీపీయం పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి మారాయిగూడెం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా సీపీయం పార్టీ తరుపున పనిచేసిన సోయం వీరస్వామి అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతిచెందాడు. అతడి సంస్మరణ సభ స్మారక స్థూపావిష్కరణకు సీపీయంపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మిడియం బాబురావు, రాష్ట్ర సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా నాయకులు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ యలమంచి రవికుమార్, దుమ్ముగూడెం మండల సీపీయం పార్టీ నాయకత్వం శనివారం భీమవరం గ్రామానికి వచ్చి సోయం వీరస్వామి సంస్మరణ సభలో పాల్గొన్నారు. ఈ స్థూపావిష్కరణ సంస్మరణ సభకు దుమ్ముగూడెం మండల పరిధిలోని సీపీయంపార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. భారీగా వచ్చిన సీపీయం కార్యకర్తలు అభిమానులు చూసి సీపీయం క్యాడర్ నుండి ఆనందంలో మునిగిపోయింది. సీపీయం పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడిగా సేవలందించిన వీరాస్వామి మృతిచెందడం సీపీయం పార్టీకి తీరని లోటని రాష్ట్ర, జిల్లా నాయకులు సంస్మరణ సభలో మాట్లాడారు. అంతేకాకుండా ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న కుగ్రామం భీమవరంలో జరిగిన వీరస్వామి సంస్మరణ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో తరలిరావడం పార్టీ క్యాడర్‌ను ఉత్సాహ పరిచింది. ఇటీవల గోదావరి వరదల్లో కూడా దుమ్ముగూడెం మండలానికి చెందిన సీపీయం పార్టీ నాయకత్వం ముంపు ప్రాంతాల ప్రజలకు, నిరాశ్రయులైన వరద బాధితులకు భోజన సౌకర్యాన్ని కూడా కల్పించింది. గత కొంతకాలంగా దుమ్ముగూడెం మండలంలో అతిపెద్దపార్టీగా ఉన్న సీపీయం పార్టీ కొన్ని ఎన్నికల్లో తమ ప్రభావాన్ని కోల్పోయింది. ఇటీవల పోడు భూముల సమస్యలు, అటవీ హక్కుల చట్టం అమలు, ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలు తదితర విషయాలపై ఆందోళన చేస్తూ దుమ్ముగూడెం మండలంలో మళ్ళీ పూర్వవైభవం పొందేందుకు దుమ్ముగూడెం పార్టీ నాయకత్వం సర్వశక్తులా పోరాడుతుంది. ఆ పార్టీ సీనియర్ నాయకులు సోయం వీరస్వామి సంస్మరణ సభకు భారీ ఎత్తులో సీపీయం పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావడంతో నూతన ఉత్సాహం కలిగి నట్లు అయ్యింది. దానికితోడు మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సీనియర్ నాయకులు సరియం కోటేశ్వరరావు ప్రసంగాలు క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపాయి.






# కాంట్రాక్టు వర్కర్లకు వేతనాలు చెల్లించాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్9:



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పని చేసే కాంట్రాక్టు వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పంచగిరి గిరి ప్రసాద్‌ను కలిసి కాంట్రాక్టు వర్కర్లకు వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో పని చేసే కాంట్రాక్టు వర్కర్లకు గత ఎనిమిది నెలల నుంచి వేతనాలు చెల్లించడం లేదన్నారు. వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎండి గౌస్, తిరుపతి, కాంట్రాక్టు వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాయినాథ ఆలయంలో సాయిదుని శంకుస్థాపన

అశ్వాపురం,అక్టోబర్09,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని కాల్వబజార్‌లో నూతనంగా నిర్మించనున్న షిరిడి సాయినాథ ఆలయంలో ఆదివారం సాయిదుని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్, బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, నంబూరి వెంకటేశ ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రవి, అరుణాచారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# వాహదారులు పెండింగ్ చలాన్లను చెల్లించండి

పోచమ్మమైదానం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఐపీఎస్, డీసీపీ పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ మధుసూధన్ పర్యవేక్షణలో సీఐ బాబులాల్ ఆధ్వర్యంలో వరంగల్ ట్రాఫిక్ ఎస్సై సిలువేరు డేవిడ్ పాత బీట్ బజార్ ప్రాంత పరిధిలో తనిఖీలు నిర్వహిస్తుండగా టీఎస్06ఈజీ1985 టూ వీలర్‌ను అదుపులోకి తీసుకోగా ఆ వాహనంపై దాదాపు 26 పెండింగ్ చలాన్లను పూర్తిగా కట్టించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలపై పెండింగ్‌లో ఉన్న చలాన్లను తప్పనిసరిగా చెల్లించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పక కలిగి ఉండాలని వాహనదారులకు ట్రాఫిక్ అవగాహణ కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించిన ట్రాఫిక్ ఎస్సై డేవిడ్ సిబ్బంది, పాల్గొన్నారు.



# కొమురం భీం పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శనీయం

**ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీం**

**టీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు వట్టం రాంబాబు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్9:



ఆదివాసీయుల ముద్దు బిడ్డ కొమురం భీం పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి ఆదర్శనీయం అని టీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు వట్టం రాంబాబు అన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద కొమురం భీం వర్ధంతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం టీఆర్ఎస్ పార్టీ ఆదివాసీ గిరిజన ప్రజాప్రతినిధులు, ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా జల్ జంగిల్ జమీన్(భూమీ, అటవీ, నీరు మాదే) అనే నినాదంతో నిజాం, బ్రిటీషర్లపై కొమురం భీం ఉద్యమించి వీర మరణం పొందారన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీక కొమురం భీం అని అన్నారు. ఆదివాసీ భూ రక్షణ చట్టం 1/70 చట్టాన్ని అమలు పరచాలని, అన్యక్రాంతం అవుతున్న అడవులు, భూముల్ని కాపాడాలని కోరారు. మహాత్యాగ శీలి కొమురం భీం ఆశయ సాధన కోసం నిరంతం గిరిజన ఆదివాసీల పక్షాన నిలబడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు పొలెబోయిన అనిల్‌కుమార్, టీఆర్ఎస్ పార్టీ గిరిజన ప్రజాప్రతినిధులు బొగ్గం రజిత, సకిని బాబురావు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజన చట్టాలు అమలు చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్9:



ఏజెన్సీలో 1/70, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు పూనెం బాలకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం కొమురం భీం వర్ధంతి సందర్భంగా మణుగూరు మండలం పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద ఉన్న కొమురం భీం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రత్యేక రాష్ట్రం కోసం దశల వారి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 9 నుంచి 17 వరకు కొమురం భీం వర్ధంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అక్రమంగా పోడు రైతులపై పెట్టిన కేసులు వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వర్సా శ్రీనివాస్, మట్ట వినోద్, గుండి నాగరాజు, రవి, ప్రవీన్, అంబేద్కర్, చంటి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పాలు,పండ్లు పంపిణీ

అశ్వాపురం,అక్టోబర్09,ప్రభాతవార్త.



మొహ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అశ్వాపురం జమామసీదు కమిటి ఆధ్వర్యంలో జగ్గారంలోని ఆరీఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ మొహ్మద ప్రవక్త బోధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, సమస్త మానవాళి సోదరభావంతో మెలగాలని, అనాథలకు, వృద్ధులకు, వితంతువులకు సహాయ సహకారాలు అందించడమేకాక వారిపై జాలి, కరుణ,దయ చూపించాలని,సర్వమానవ సమానత్వం,శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. జమామసీదు గౌరవ అధ్యక్షులు షేక్ ఖాజా, అధ్యక్షులు షేక్ ఖలీల్,ఉపాధ్యక్షులు షేక్ ఖదీర్, కోశాధికారి సయ్యద్ యాకూబ్ అలీ,ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్వర్, కమిటి సభ్యులు షేక్ అబ్దుల్ బారి,ఆశ్రమ నిర్వహకురాలు షెహనాజ్ బేగం, వృద్ధులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్, ఆసరా ఫించన్ పథకాలు పేదలకు కొండంత భరోసా

**-లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్**

పోచమ్మమైదానం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని 32, 33, 34, 40, 41 డివిజన్ల లబ్ధిదారులకు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చొరవతోతెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి సహాయనిధి, ఆసరా ఫించన్ పథకాల ద్వారా మంజూరైనటువంటి చెక్కులను ఆదివారం తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు, ఏ నాయకులు చేయలేని విధంగా సీఎం కేసీఆర్ నిరుపేదలకు అండగా ప్రతి ఇంట్లో సంతోషాలు నింపుతున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమి కులమత పేదలు లేకుండా అంబేద్కర్‌ఆశయాలను ఆచరణలో పెడుతూ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా నిరుపేదలు సమాజంలో గర్వంగా తల ఎత్తుకొని జీవించేలా తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నదని అందులోభాగమే ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి, ఆసరా పింఛన్లు, ఇంకా అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఈ పథకాల ద్వారా ఎంతో మంది నిరుపేదలకు భరోసాగా నిలుసునతన్న పథకాలని ప్రజలు సగర్వంగా చెప్పుకోవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయాలనే తపన, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో గతంలో లేని విధంగా తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ఇప్పుడు ప్రజల కళ్లముందే జరుగుతున్నదని ప్రజలు కోరుకున్న విధంగా వరంగల్ నగర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తూనే ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్, కార్పోరేటర్లు దిడ్డి కుమారస్వామి ముష్కమల్ల అరుణ సుధాకర్, పల్లం పద్మా రవి భోగి సువర్ణ సురేష్, సోమిశెట్టి ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాన్సిరామ్ ఆశయ సాధన కోసం పనిచేద్దాం



ఇల్లందురూరల్,ప్రభాతవార్త: బహుజనుల అభివృద్ధి కోసం బిఎస్పీని స్థాపించి అనేక పోరాటాలు చేసిన మాన్యవర్ కాన్షీరామ్ వర్ధంతి వేడుకలను ఆదివారం బిఎస్పీ కార్యాయలంఒ ఘనంగ నిర్వహించారు.ఈ సందర్భంగ అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలర్పించారు.ఈ మేరకు బిఎస్పీ నాయకులు మాట్లాడుతూ,బిఏఎంసీఈఎఫ్,దళితుల కోసం డీఎస్-4ను 40 ఏళ్ళ క్రితం ప్రారంభించారన్నారు.అయితే దీనిలో అధికారంలోకి రాలేమని బహుజనుల అభివృద్ధి సాధ్యం కాదని గుర్తించి 1984లో బిఎస్పీని స్థాపించారన్నారు.అంబేద్కర్ ఆశాల సాధన కోసం బహుజనుల పాలన రావాలన్న లక్ష్యంతో అనాటి నుంచి నేటి వరకు పోరాటం చేస్తునే ఉన్నట్లు తెలిపారు.దేశంలోని అన్ని రా ష్ట్రాల్లో బహుజనుల ఓట్ల కోసం నాయకులు నాటకాలు అడుతున్నరన్నారు.కేవలం ఓట్లు మాత్రమే బహుజనులవని,సీట్లు అధికారం మాత్రం అగ్రవర్ణాల వారికే చెందుతున్నాయన్నారు.ఈ విధానంలో మార్పు తీసుకోని వచ్చేందుకు బహుజనులందరు ఒక్క తాటిపేకి రావలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిలా ్ల కార్యదర్శి కాంతారావు,నియోజకవర్గ ఉపాధ్యాక్షులు జయరాం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు,మహిళ విభాగ కన్వీనర్ పళ్లెం శశికళ, శ్రీనువాసురావు,ఆనందరావు పాల్గొన్నారు.

## జేకే5 ఓసీని ప్రైవేట్ పరం చేయకండి



ఇల్లందు రూరలల్,,ప్రభాతవార్త: ఇల్లందు ఏరియా పరిధిలోని ఇల్లందులో కొనసాగుతున్న ఏకైర జేకే5 ఎక్స్‌టెన్షన్ ఓసిని ప్రయివేట్ పరం చేయవద్దని విన్నవిస్తు టీబీజికేఎస్ అధ్వర్యంలో ఆదివారం డైరెక్టర్ పా చంద్రశేకర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ మేరకు టిబిజికేఎస్ ఉపాధ్యాక్షుడు ఎస రంగనాథ్ మాట్లాడుతూ,కొత్తగా ప్రారంభించి జేకే ఎక్స్టెన్షన్ పూర్తిగా ప్రయివేట్ పరమైతుదనే వార్తలు ఇల్లందు ప్రజలను,కార్మికులను కలవరపెడుతుందన్నారు.ఇదే జరిగితే ఇల్లందు మనుగడ పూర్తిగ ప్రశ్నార్థకంలోకి నెట్టబడుతుందన్నారు.ఇలాంటి ఆలోచన ఉంటే తక్షణమే నిలిపివేయాలిని కోరినట్లు తెలిపారు.దీన్ని స్పందించిన డైరెక్టర్ పా చంద్రశేఖర్ ఇల్లందు ఏరియాను తప్పకుండా పరిరక్షిస్తామని,ఇక్కడి కార్మికులను ఎక్కడికి బదిలీ చేయమన్నారు.సింగరేణికి ఇల్లందు ఏరియా ఎంతో ముఖ్యమని దీన్ని కాపాడకునేందుకు త్వరలో నూతన ఓసిని ప్రారంభించనున్నటు తెలిపారు.అయను కలిసి వినతి పత్రం ఇచ్చినవారిలో బొల్లెదుల ప్రభాకర్,మేకుల శంకర్,సతీష్,అజీజ్, సత్యనారయణ,నగేష్, జాఫర్, మలమ్య తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త: తహాశీల్దార్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను అదివారం ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ కె.వి శ్రీనివాసరావు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉత్తర భారతదేశ ఆటవిక తెగకు చెందిన వాల్మీకి బతుకుతెరువు కోసం దక్షిణ భారతదేశం నల్లమల్ల ఆడవుల్లో ఆర్య తెగ వలన జ్ఞానోదయమై సంస్కృతంలో రామాయణాన్ని రాశారని, జీవితంలో క్రమశిక్షణ, విలువల గురించి శ్లోకానికి నాంది పలికారని అన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ కార్యాలయం రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 14న గుండాల బహిరంగ సభకు రండి




టేకులపల్లి,ప్రభాతవార్త: ఈ నెల 14న గుండాల మండలంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని న్యూడెమోక్రసి నాయకులు పిలుపు నిచ్చారు. అదివారం పాతర్లగడ్డ గ్రామంలో కోటేర్ల (అరకల)తో ప్రదర్శన నిర్వహించారు. న్యూడెమోక్రసి రాష్ట్ర నాయకుడు ఆవునూరి మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆటవి సంరక్షణ నియమాల సవరణను రద్దు చేయాలని గుండాల మండలంలో జరిగే సభను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా నాయకులు ఎట్టి నరసింహరావు, ఇప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, మేకల వినోద్ నాయకులు పూనెం సమ్మయ్య, బుర్క రమేష్, పొట్టయ్య బుచ్చిరాములు పాల్గొన్నారు.

## సర్వే పూర్తయిన తర్వాత తక్షణమే ఎఫ్ఆర్‌వో పట్టాలుఇవ్వాలి

టేకులపల్లి, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం జీవో 140జారీ చేయడంతో ఏడాది క్రితం దరఖాస్తులు సేకరించిన అధికారులు గత రెండు రోజుల నుంచి మండలంలోని అన్ని పంచాయతీలలో పోడు భూముల పట్టాల కోసం సర్వే ప్రక్రియను చేపట్టడం పట్ల తెలంగాణ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీపీఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రాంచందర్ హర్షం వ్యక్తం చేశారు.పోడు భూముల సర్వే పూర్తికాగానే ఎఫ్ఆర్‌వో పట్టా పుస్తకాలను వెంటనే అందజేయాలని ప్రభుత్వంను కోరారు.




## కోయగూడెం ఉపరితల గనిని పరిశీలించిన డైరెక్టర్



టేకులపల్లి, ప్రభాతవార్త: కోయగూడెం ఉపరితల గనిని సింగరేణి సంస్థ డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్ అదివారం గనిలో జరుగుతున్న పనిని పరిశీలించారు.పర్యటనలో భాగంగా కోల్ బెంచ్ తనిఖీ చేసి రోజు వారి బొగ్గు ఉత్పత్తి, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజువారి లక్ష్యాలను అధిగమించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఇల్లందు ఏరియా జీయం శాలెం రాజు, ఏరియా సెఫ్టి ఆఫిసర్ పి.శ్రీనివాసు, కోయగూడెం ప్రాజెక్టు అధికారి ఎన్.వి. ఆర్ ప్రహ్లాద్, ప్రాజెక్టు ఇంజనీర్ శివశంకర్, మేనేజర్ సౌరబ్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కాన్షీరాం వర్ధంతి వేడుకలు



టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని మద్రాసుతండా గ్రామంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం వర్ధంతి వేడుకలు అదివారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ నాయకులు బదావత్ ప్రతాప్ కాన్సిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు అరుణ్, రామస్వామి, గ్రామ నాయకులు లచ్చు, తులసమ్మ, లావణ్య, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కాన్షిరామ్ ఆశయాలను కొనసాగిస్తాం



గుండాల, అక్టోబరు 9 ప్రభాతవార్త : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్య కాన్షిరాం ఆశయాలను కొనసాగిస్తామని బిఎస్పి జిల్లా కార్యదర్శి బొమ్మెర రాంబాబు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కాన్షిరాం 16వ వర్దంతిని ఘణంగా నిర్వహించారు. ఈ దేశంలో ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా బిఎస్పి పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ఉత్తరప్రదేశ్‌లో మాయావతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత తనకే దక్కుతుందని అన్నారు. మన రాష్ట్రంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ తన ఐపిఎస్ ఉద్యోగాన్ని వదిలి పార్టీలో చేరి కాన్షిరాం ఆశయసాధన కోసం రాజ్యాధికార యాత్రను చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. తెలంగానా రాష్ట్రంలో అన్ని వర్గాలకు న్యాయంచేయాలంటే ఒక్క బిఎస్పితోనే సాధ్యమన్నారు. నేటి యువత కాన్షిరాం ఆశయాలను పునికిపుచ్చుకోవాలని పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ సంపత్, కార్యదర్శి అనిల్‌కుమార్, ప్రశాంత్, వజ్జ ఎర్రయ్య, స్థానిక ప్రజాప్రతిణిధులు ఎంపిపి ముక్తి సత్యం, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# 14న జరిగే బహిరంగ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఇల్లందురూరల్,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు ఎన్డీ అధ్యర్యం ఈ నెల 14 గుండాలలో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని డిమాండ్ చేస్తు అందకు సంబంధించిన ప్రచార వాల్‌పోస్టుర్లను ఆదివారం ముకుందాపురంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగ ఎన్డీ నాయకులు మాట్లాడుతూ.అటవీ ప్రాంతంలో దాదాపుగా 80 రకాల విలువైన ఖనిజాలు నిక్షిప్తిమై ఉన్నాయన్నారు.వీటి వెలికి తీసేందుకు కుట్ర పన్నిన కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ,గిరిజనులను అడవి నుంచి గెంట్టివేసేందుకు వారికి మావోయిస్టులతో సంబంధాలను అంటగడుతూ వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు ఆరోపించారు.అటవీ ప్రాంతాన్ని కార్పొరేట్ సంస్థల అధిపతులైన అంబానీ,అదానీలకు అప్పగించేందకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.లక్షల కోట్ల రూపాయలను వెచ్చించి బిజేపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకోని వచ్చిన ఈ సంస్థలకు మేలు చేసేందుకు అటవీ సంరక్షణ నియమాళిని తెరపేకి తీసుకోని వచ్చిందన్నారు.ఈ నియమాలు అమలులోకి తీసుకోని వస్తే దేశవ్యాప్తింగ దాదాపుగ 40 కోట్ల మంది ప్రజలు ప్రమాదంలో పడతారన్నారు. వీరిలో అడవినే నమ్ముకున్న 12 కోట్ల మంది ఆదివాసీ,గిరిజనలు రోడు ్డ పాలైతారన్నారు.దీనికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మురను అడ్డుపెట్టుకోని ఆదివాసీ,గిరిజనులు సమాధి చేసేందుకు ఆటవీ నియమాలకు చట్టబద్దత తీసుకోని వచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు.దీన్ని వ్యతిరేకిస్తు ఈ నెల 14 గుండాల మండలంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభకు దేశవ్యాపితంగ ఉన్న అన్ని వర్గాలకు చెందిన నాయకులు పాల్గొంటారన్నారు.ఈ బహిరంగ సభకు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో నరాటి వెంకన్న,బొగ్గారపు వెంకన్న,రంగయ్య,బైరెడ్డి అనిల్‌రెడ్డి, లక్ష్మయ్య, సమ్మయ్య,గంగారపు కొటయ్య, కంట్లమయ్య,గురుస్వామి పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం ఆదర్శం: ఎమ్మెల్యే మెచ్చా

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వాల్మీకి ఆలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని జెండా ఆవిష్కరించి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మెచ్చా మాట్లాడుతూ వాల్మీకి జయంతిని ఇంత ఘనంగా నిర్వహించడం సంతోషకంగా ఉందని అన్నారు. కృషి, పట్టుదల ఉంటే ఎటువంటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చునని ఇందుకు వాల్మీకి మహర్షి నిదర్శనమని అన్నారు. సాధించాలనే తపన ఉంటే ఎటువంటి మనిషి అయినా ఆదర్శ పురుషుడిగా మారతారని దానికి ఉదాహరణ





వాల్మీకి జీవితం అని అన్నారు. రామ అనే పదం పలకడం రాని అతి సామాన్యమైన వ్యక్తి ఆదికావ్యాన్ని రచించడం జరిగిందని ఆయనను స్మరించుకోవడం మన బాధ్యత అని ఆయన బాటలో అందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిటిసి వేముల భారతి, నాయకులు ఆలపాటి రాము, ముబారక్‌బాబ, సత్యవరపు సంపూర్ణ, బజారీ, ఎస్ఐ సాయి కిషోర్‌రెడ్డి, నల్లబోతుల నాగు, శ్రీను, రమణ, నాగరాజు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర కమిటీ ఎన్నిక





**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర కమిటీ ఎన్నిక ఆదివారం జరిగింది. నియోజకరవ్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని గిరిజనభవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షలుగా పూర్వ అధ్యక్షుడైన దమ్మపేట మండలానికి చెందిన ఆలపాటి రామచంద్రప్రసాద్ ఎన్నిక కాగా కార్యదర్శిగా అశ్వారావుపేటకు చెందిన కోటగిరి సీతారామస్వామి, కోశాధికారిగా వేంసూరు మండలానికి చెందిన గంగిరెడ్డి గుర్వారెడ్డి నియామకం అయ్యారు. అదే విధంగా ఇతర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. ఇదిలా ఉండగా రైతులు లేకుండా నూతన యూనియన్ ఏర్పాటు చేయడం తగదని, గతంలో ఉన్న రైతు నాయకులు రైతులకు ఎటువంటి సాయం చేయలేదని ఇప్పుడైనా ఓటింగ్ ద్వారా ఎన్నుకోవాలని లేకుంటే బాధిత రైతులందరం కలిసి మరో యూనియన్ ఏర్పాటు చేసుకుంటామని ఆందోళన చేశారు. వారిని నాయకులు సర్దిచెప్పారు. అనంతరం రాష్ట్ర నూతన పామాయిల్ కార్యవర్గం దమ్మపేట మండలంలోని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలుసుకు న్నారు. కాగా వారికి తుమ్మల శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు.

## ప్రభుత్వం చిత్తశుద్ధితో పోడు పట్టాలు ఇవ్వాలి



**దమ్మపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీహక్కుల చట్టాన్ని అవకతవకలు లేకుండా చిత్తశుద్ధితో పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి అమర్లపూడి రాము కోరారు. ఆదివారం మండలంలోని జమేదారుబంజర, గురవాయిగూడెం, లింగాలపల్లి, గండుగులపల్లి, మొండివర్రె, దురదపాడు గ్రామాలలో పోడుసాగు రైతులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేపై అవగాహన కల్పించారు. రైతులకు సర్వే ఎలా నిర్వహించుకోవాలి తదితర అంశాలపై తెలియజ శారు. భూములు సర్వేకి వచ్చిన అధికారులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా భూములు సర్వే నిర్వహించాలని, సర్వే నిర్వహించినట్లుగా రైతులకు సర్వే జరిపిన ఆధారాలు ఇవ్వాలని, 2005 అటవీ హక్కుల చట్టాన్ని యదావిధిగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటి సత్యం, బండి ఆదినారాయణ, కుంజా కాంతారావు, కాక రమేష్, కుర్సం ముత్యాలరావు, కీసరి వెంకటేష్, రాముడు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**
ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తహశీల్దార్ చల్లా ప్రసాద్ సూచనల మేరకు ఆదివారం అశ్వారావుపేటలో ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని బూత్‌లెవెల్ స్థాయిలో బూత్ లెవెల్ ఆఫీసర్‌ల సమక్షంలో ఈ కార్యక్రమం జరిపారు. పలువురు ఓటరు కార్డుకు తమ ఆధార్‌ను అనసంధానం కోరుతూ దరఖాస్తులు చేసుకున్నారు.




## మెచ్చాకు మల్లారం వాసుల వినతి



**దమ్మపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**
మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు మల్లారం శివారులో సిపిఐ ఆధ్వర్యంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న కుటుంబాల వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఎండనక, వాననక మేము నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటుండగా మాకు సమీప రైతు మా బాధ చూడలేక వారి వ్యవసాయ బోరు నుండి నీరు ఇస్తున్నారన్నారు. అయితే అటువంటి రైతుపై విద్యుత్ అధికారులకు దమ్మపేట ఉప సర్పంచ్ అతని అనుచరబలంతో మాకు మంచినీళ్ళు లేకుండా అడ్డుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారి ఆగడాలను అడ్డుకోవాలని మెచ్చాకు వినతిపత్రం అందజేశారు.




## వాల్మీకి బోయలను యస్టీలో చేర్చేందుకు కృషి చేస్తా: మెచ్చా



**దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 9 ప్రభాతవార్త :**
సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన మహా కవి వాల్మీకిబోయ జయంతి ఉత్సవాలలో శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాల్మీకి బోయలను యస్టీ జాబితాలో చేర్చాలని, వారి న్యాయమైన కోర్కెను ప్రభుత్వ చట్టసభల్లో చర్చించి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండాఅవి ష్కరణ గావించారు. అనంతరం ఆయన వాల్మీకి బోయలనుద్దేశించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి చెందిన వాల్మీకి బోయలు అనేక పోరాటాలు చేస్తూన్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. త్వరలోనే యస్టీ లో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాల్మీకీ బోయలు మెచ్చా నాగేశ్వరరావు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, టిఆర్‌యస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, వాల్మీకీ సంఘం నాయకులు బోగిం నర్సింహారావు, మళ్ళా వెంకటేశ్వరరావు, ఉలవల రాంబాబు, బోగిం సత్యం, కొండా ప్రసాద్, మళ్ళా రాంబాబు, మురికి రాంబాబు, మళ్ళా సీతారావమ్మ, పుల్లమ్మ తదితరులు ఉన్నారు. యంపిపి కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు వాల్మీకీ జయంతిని అధికారికంగా జరిపారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో యంపిపి , వైస్ యంపిపి, యంపిటిసి దేవరకొండ అజయ్‌కుమార్, సిబ్బంది శ్రీనివాసరావు, దాస్ తదితరులున్నారు.

### ఆయిల్‌ఫాం రైతుసంఘం డైరెక్టర్‌గా ఇస్లావత్

**దమ్మపేట రూరల్ ,ఆక్టోబర్ 9 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫాం రైతు సంఘం డైరెక్టర్ గా రెండవసారి నాగుపల్లికి చెందిన ఇస్లావత్ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా నియామకం అయ్యారు. వరుసగా నియామకం కావడంపట్ల గ్రామస్థులు ,పామా యిల్ రైతులు అభినందనలు తెలిపారు. గతంలో శ్రీనివాస్ నాగుపల్లి సర్పంచ్‌గా పదవిభాధ్యతలు చేపట్టి పలువురికి ఆధర్శంగా ఉండటంతో మరలా ప్రస్తుత కాలానికి ఆయన సతీమణి ఇస్లావత్ నాగమణి కూడా సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ముచేయకుండా ప్రతి ఒక్కరికి తన సహకారాలు అందిస్తానని, అలాగే పామాయిల్ రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా, పామాయిల్ సమస్యలపై ప్రశ్నిస్తానన్నారు. తనను రెండవసారి డైరెక్టర్ గా సూచించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

### ఎంపిడిఓ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

**దమ్మపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త:**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేశారు. రామాయణ గ్రందాన్నిరచించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అని ఆ మహనీయుని స్మరించుకోవడం వల్ల భావితరాలకు మార్గదర్శకం చూపిన వాళ్ళమవుతామని అన్నారు. అడవుల్లో పెరిగి మహా రుషిగా ఎదిగిన మహనీయుడు వాల్మీకి అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంపిటిసి అజయ్‌కుమార్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ రాములు నాయక్

కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 9
సింగరేణి మండలంలో ఆదివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు విశ్వనాథపల్లి పంచాయతీ లింగం బంజర గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరక్టర్ సూరపరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి సీతారాంరెడ్డి శనివారం మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎంఎల్ఏ పరామర్శించారు. అదేవిధంగా ఎర్రబోడుకు చెందిన తెరాస నాయకులు దమ్మాలపాటి ప్రసాద్ తల్లి వరమ్మ అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుఝామున మృతి చెందారు. వైరా ఎంఎల్ఏ ఆమె



పార్థివకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎంఎల్ఏ వెంట వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సంత ఆలయ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తెరాస మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, మండల ఉపాధ్యక్షురాలు



పప్పుల నిర్మల, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, అడ్డగోడ అయిలయ్య, ఉపేందర్, బత్తుల శ్రీనివాసరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, ఇమ్మడి తిరుపతిరావు, ఎండి హనీఫ్, మజీద్ పాషా, అడపా పుల్లారావు ఉన్నారు.




# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం

కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 9
వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు అన్నారు ఎంపిడివో కార్యాలయంలో సోమవారం వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారని చరిత్ర చెప్తుందని ఈ రోజు మనం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకుని తమ లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఎన్నో వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం ఎవరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞానసముపార్జన ఎవరికైనా సాధ్యమేనన్నారు. రామాయణం రచించిన



ఆదికవి అని గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ అడ్డగోడ అయిలయ్య, ఎంపిడివో సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురికి మాజీ ఎంఎల్ఏ నివాళి



కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 9
సింగరేణి మండలంలో అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను వైరా మాజీ ఎంఎల్ఏ బానోతు మదన్‌లాల్ ఆదివారం పరామర్శించారు. విశ్వనాథపల్లి పంచాయతీ లింగంబంజరకు చెందిన సీతారామరెడ్డి శనివారం మరణించారు. ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఎర్రబోడుకు చెందిన తెరాస నాయకులు దమ్మాలపాటి ప్రసాద్ మాతృమూర్తి వరమ్మ మృతి చెందగా ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్, తెరాస నాయకులు జడల వెంకటేశ్వర్లు, బుక్యా చందు, గౌసుద్దీన్ పాల్గొన్నారు. అదేవిధంగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కూడా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ముస్లీం తెగల సంఘం నియోజకవర్గం నూతన కార్యవర్గం

వైరారూరల్, అక్టోబర్09, ప్రభాతవార్త:
మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో ఆదివారం తెలంగాణ సంచార ముస్లీం తెగల నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని జిల్లా ఉపాధ్యక్షులు ముస్తఫా ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జమీల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ సమక్షంలో ఎన్నిక చేయడం జరిగింది. నియోజకవర్గ అధ్యక్షుడిగా జింకలగూడెం గ్రామానికి చెందిన షేక్ ముస్తఫా, ప్రధాన కార్యదర్శిగా వైరాకు చెందిన షేక్ బాబా, ఉపాధ్యక్షులుగా జింకలగూడెం గ్రామానికి చెందిన హిమామ్ వలీ, బాద్‌షా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గొల్లపూడి గ్రామానికి చెందిన సుభాని,



జింకలగూడెం గ్రామానికి చెందిన సైదా, ఏన్కూరు గ్రామానికి చెందిన బషీరుద్దీన్, కొణిజర్ల గ్రామానికి చెందిన రియాజ్‌భాయ్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పాలడుగు గ్రామానికి చెందిన మస్తాన్‌వలీ, హుస్సేన్ కమాల్, అఫ్జల్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా జింకలగూడెం గ్రామానికి చెందిన ఇస్మాయిల్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీలుగా ఎంపికైన వారు జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు మండలంలో ఎంఎల్ఏ పర్యటన

కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 9
సింగరేణి మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలను సోమవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ప్రారంభించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్నలు తెలిపారు. సింగరేణి మండలం పాటిమీదగుంపు, బాజుమల్లాయిగూడెం, చీమలపాడు, నానునగర్ తండా, బోటితండా, గేటు రేలకాయలపల్లిలలో సిసి రోడ్ల శిలాఫలక ఆవిష్కరణ, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు చెప్పారు తెరాస ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ధూళిపాళ్ళ స్వరాజ్యమ్మకు నివాళులు

వైరా, అక్టోబర్09, ప్రభాతవార్త:
వైరాలో సీనియర్ రాజకీయ నాయకులు ధూళిపాళ్ళ నాగేశ్వరరావు మాతృమూర్తి స్వరాజ్యమ్మ ఇటీవల మృతి చెందారు. ధూళిపాళ్ళ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎంపి నామ నాగేశ్వరరావు ఆదివారం వైరా ఎమ్మెల్యే రాములునాయక్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా స్వరాజ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు నామ



భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బొర్రా రాజశేఖర్, జైపాల్, కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, పవిత్ర కుమారి, లాల్‌మహ్మద్, అప్పం సురేష్, రత్నరాజు, బిడికె. రత్నం, ఎం.సీతా రాములు, నంబూరి కనకదుర్గ, వేల్పుల పావని, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంరెడ్డికి కాంగ్రెస్ నాయకుల నివాళి



కారేపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 9
సింగరేణి మండలం విశ్వనాథపల్లి పంచాయతీ బంజరకు చెందిన సీనియర్ పార్టీ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి సూరపురెడ్డి సీతారామిరెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ నేతలు పరామర్శించారు ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, టిపిసిసి సభ్యులు దారావత్ భద్రునాయక్, సొసైటీ డైరక్టర్ బానోతు హీరాలాల్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, యువజన నాయకులు దారావత్ వినోద్‌నాయక్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మేదర టోనీ, బోడు సెర్‌రాం, వాంకుడోతు గాంధీ, షేక్ అప్సర్ పాల్గొన్నారు.

# వైరాలో నూతన డైమండ్ జిమ్ ప్రారంభం

వైరా, అక్టోబర్09, ప్రభాతవార్త:
వైరాలో బాట్లింగ్ ఎదురుగా నూతన డైమండ్ జిమ్‌ని మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. జిమ్ వ్యవస్థాపకులు వజ్రాల నవీన్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. యువకులు దేహదారుడ్యం పొందాలని ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, జెడ్పిటిసి కనకదుర్గ, గుమ్మా రోశయ్య, మిట్టపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# నకిలీ మిరప విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



*తల్లాడ,ప్రభాతవార్త, అక్టోబర్ 9*

తల్లాడ మండలంలోని నారాయణపురంలో సుమారుగా 20 నుండి 30 మంది రైతులు సుమారుగా 50 నుండి 60 ఎకరాలకు రెడ్డిగూడెం వద్ద నిర్వహిస్తున్న రవీంద్రారెడ్డి నర్సరీ నుండి తీసుకవచ్చిన మిరపనారు భాగ్యలక్ష్మీ,నవీన్, వసుందర తదితర రకాలు గత 50,60 రోజుల క్రితం నుండి తీసుకవచ్చిన నారాయణపురం రైతులు తమ పొలాల్లో నాటు వేసారని బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు తెలిపారు. ఈ మిరపనారు నాటిన నుండి గత వారం వరకు బాగానే ఏపుగానే పెరిగాయని, రైతులు కూడా వ్యవసాయ వారు చెప్పిన విధంగానే యాజమాన్య పద్దతులు పాటిస్తూనే తోటలు పెంచుతూ ఉన్నారన్నారు నారాయణపురం రైతులు 15 నుండి 20 సంవత్సరాల మిరప తోటలు పండించిన అనుబవం కలిగిన రైతులేన న్నారు. గత వారం వరకు ఏపుగా పెరిగిన తోటలు క్రమేపి మొత్తం ఎండిపోతున్నాయని చెప్పారు. ఈ విషయమై రైతులు సరాసరి యాజమానిని అడగ్గా తమకు ఎలాంటి సంబంధం లేదని చెప్తున్నారని అన్నారు ఈ విషయాన్ని తాము ఈ రోజు తెలుసుకుని రైతుల పొలాల్లో పర్యటించగా రవీంద్రారెడ్డి నర్సరీ నుండి తీసుకవచ్చిన నాటు వేసిన మిర్చి తోటలు మాత్రమే ఎండిపోయాయని, మిగతా రైతుల తోటలు బాగానే ఉన్నాయన్నారు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చేంతవరకు తమ పార్టీ వారి తరపున పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆపతి వెంకట రామారావు, ప్రధానకార్యదర్శి గాదె కృష్ణారావు, ఓబిసి మోర్చా అధ్యక్షులు వాడపల్లి నాగేశ్వరరావు, ఎర్రా ఉపేందర్‌రెడ్డి, రైతులు లక్ష్మారెడ్డి, జాన్‌పాషా, అంజిరెడ్డి, కోటారెడ్డి, నాగార్జునరెడ్డి, సుబ్బిరెడ్డి, నరసింహారెడ్డి, పాత్రికేయులు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు ఆదూరి



*తల్లాడ, ప్రభాతవార్త, అక్టోబర్ 9*

తల్లాడ మండల కలకొడిమ గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు ఆదూరి వెంకటరత్నం శనివారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాపసభలో రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఎత్తిన జెండా దించకుండా తుదిశ్వాస వరకు నమ్మిన సిద్దాంతం కోసం సమసమాజ నిర్మాణం కోసం పోరాడారని అన్నారు. గ్రామ పార్టీ నిర్మాణంలో కీలకంగా పనిచేసారన్నారు. పార్టీ మండల కమిటి సభ్యులుగా , వ్యకాస మధిర డివిజన్ సభ్యులుగా పేదల ఇళ్లస్తలాల కోసం భూ పోరాటంలో ముందుండి పోరాటం చేసారని, 2008లో భూపోరాటంలో 80 సంవత్సరాల వయస్సులో తల్లాలో జరిగిన అమరణ నిరాహార దీక్షలో వారం పాటు పాల్గొనడం పార్టీ పట్ల ఆయనకు ఉన్న నమ్మకానికి నిదర్శమని చెప్పారు. వెంకటరత్నం ఆశయాల కోసం పనిచేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, జిల్లా కార్యవర్గసభ్యులు మాచర్ల బారతి, జిల్లా కమిటి సభ్యులు మాదినేని రమేష్, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సేలం సత్యనారాయణరెడ్డి ,నల్లమోతు మోహనరావు, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్, ఆదూరి జీవరత్నం, దూల జనార్దన్, సూరంపల్లి గోపాలరావు, పులి వెంకటనర్సయ్య, మాజీ శాఖా కార్యదర్శి బండి నాగేశ్వరరావు, నాయకులు కొమ్మినేని ఆదినారాయణ, అనంతోజు సూరయ్య, కొమ్మినేని కృష్ణయ్య పాల్గొన్నారు.

## సీపీఐ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

*పెనుబల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ 24వ జాతీయ మహాసభలు ఈ నెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు విజయవాడలో జరగనున్నాయని, ఈ మహాసభల జయప్రదానికి ప్రజలు, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో విజయవాడ తరలాలని సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో సీపీఐ జాతీయ మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బిజేపి నాయకత్వంలో సంఘ్, పరివార్ శక్తులు విజ్రుంభించి మత, కుల ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతూ సమాజాన్ని ముక్కలుగా విజ్రుంభిస్తూ విధ్వంసకర పాలన సాగిస్తున్నారని, ప్రశ్నించిన వారిపై ఈడి వంటి సంస్థలను ఉసిగొల్పి దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయిలో లౌకిక శక్తులను కూడగట్టి బిజేపికి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో లౌకిక కూటమి సాధించేందుకు ఈ మహాసభ కృషిచేస్తుందని అన్నారు. ఈ మహాసభలకు 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరై సౌహార్ద సందేశాలు ఇస్తారని, వివిధ రాష్ట్రాల నుండి ముఖ్యమంత్రులు హాజరవుతారని సుధాకర్ తెలిపారు.

## ఘనంగా వాల్మీకి మహార్షి జయంతి



*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*

రామాయణ మహా కావ్యాన్ని లిఖించిన జ్ఞాననిధి వాల్మీకి మహార్షి అని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అన్నారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం సంస్కృత సాహిత్యంలో ఆదికవి వాల్మీకి మహార్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.రాముడు దివ్య చరిత్రను సంపూర్ణంగా మానవాళికి పరిచయం చేసిన ఆది కవి వాల్మీకి మహార్షి అని అన్నారు.ఈ జయంతి కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ఇన్‌చార్జ్ పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు మాన్‌సింగ్, కృష్ణ, శ్రీను, ముత్తిలింగం, వెంకట నర్సయ్య, మండల పరిషత్‌కు చెందిన సిబ్బంది నాగమణి, గ్రామస్తులు, ప్రేమ్, చుక్క నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విద్యాసంస్థలు పున: ప్రారంభం

**కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** దసరా సెలవులు ముగియడంతో సోమవారం నుంచి మండల వ్యాప్తంగా విద్యాసంస్థలు పున: ప్రారంభం కానున్నాయి.గత నెల 26 నుంచి ఈ నెల 9వరకు పాఠశాలలకు, ఈ నెల 2 నుంచి 9వ,తేదీ వరకు జూనియర్ కళాశాలకు ప్రభుత్వం సెలవులు ఇవ్వడం జరిగింది.

## రాంనారాయణ,రవీంద్ర శేషు ఎన్నిక పట్ల హర్షం

*కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టీయుడబ్ల్యుజే ఐజేయు) నేషనల్ కౌన్సిల్ మెంబర్లుగా ఖమ్మం జిల్లా సీనియర్ జర్నలిస్ట్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రాంనారాయణ, అమరవాది రవీంద్ర శేషు ఎన్నిక పట్ల టీయుడబ్ల్యుజే ఐజేయు జిల్లా కమిటీ సభ్యులు చిలుముల రమేష్, తాతా శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు కోటగిరి రాము, ఇతర జర్నలిస్టులు ఆదివారం వారి ఇరువురు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయ మన్నారు.సుదీర్ఘకాలంగా జర్నలిస్టులుగా పనిచేస్తూ యూనియన్‌లో నేషనల్ కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు.

## పనులు నాణ్యతతో చేపట్టాలి

*మరిపెడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠవాలలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సకాలంలో నాణ్యతతో చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు పెద్దబోయిన వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆదివారం మండలంలోని గుండెపుడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు - మన బడి కార్యక్రమంలో విడుదల అవుతున్న నిధులను వృదా కాకుండా ప్రాధాన్యత క్రమంలో మౌళిక వసతులు కల్పించాలన్నారు. జిల్లా అధికారులు పనులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు.




## నాగమ్మను పరామర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి



*కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యానికి గురై ఖమ్మం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన చంద్రుపట్ల గ్రామ ఎంపీటీసీ కుక్కా నాగమ్మను ఆదివారం తెరాస జిల్లా నాయకులు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని కుక్కా యాలాద్రి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాస్, మండల టీఆర్ఎస్ నాయకులు యాసా వెంకటేశ్వరరావు, చెన్నూరు కెవిఆర్, ఏనుగు సత్యంబాబు, బిసి సంఘం కల్లూరు మండల అధ్యక్షులు లింగనబోయిన పుల్లారావు, కిరణ్, నరసింహారావు, తూము నరసింహారావు, కాటంనేని వీరభద్రరావు, అలనేని అచ్యుతరామయ్య, వార్డు సభ్యులు తిప్పారెడ్డి రామనరసింహారావు, కోలా సత్యం, తిప్పారెడ్డి నరసింహారావు, బత్తుల రాము, ఎనుముల రాము, మోదుగు గోవింద్ స్వామి, బండి వీరయ్య, చీపు శ్రీను, దంతాల రవి, రమేష్, నాగేశ్వరరావు, సీతారాములు, జగదీష్, జగ్గయ్య, ఎర్రయ్య, మారయ్య, దాసు, ప్రకాష్,రాజు పాల్గొన్నారు.

## ఏకుపాటిని పరామర్శించిన డాక్టర్ మట్టా



*కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన ఏకుపాటి అప్పారావు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా ఆదివారం జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ వారి నివాసానికి వెళ్ళి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం వర్కింగ్ అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, ఏకుపాటి కృష్ణయ్య, బత్తుల రాము, ఏనుగు సత్యం, కెవిఆర్. బాబు, సత్తెనపల్లి కృష్ణయ్య, కేతినేని సత్యం, కృష్ణ, పోట్రు పుల్లయ్య, వాడేపల్లి అప్పలస్వామి, వెంకటరెడ్డి, మచ్చా వెంకటేశ్వరరావు, కొమ్మిని శ్రీను, గుర్రం నాగయ్య, శౌరి, బానోత్ పంతులు, రేపాకుల రామకృష్ణ, స్టాలిన్, ఓయూ విద్యార్థుల నాయకులు దార వీరబాబు, గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు పోలీస్ నియామక శారీరక దేహదారుడ్య పరీక్షల ప్రత్యేక శిక్షణ

*కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణం నందు నేడు పోలీస్ నియామక ప్రక్రియ శారీరక దేహదారుడ్య పరీక్షల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యాయామ విద్యాశిక్షకులు పసుపులేటి వీరరాఘవయ్య, ఫిజికల్ ట్రైనర్ ఏనుగుల అంజి, ట్రైనర్ నంద్యాల గోపాలరావు, టెక్నికల్ అసిస్టెంట్ తలపురెడ్డి గౌతమ్‌రెడ్డి తెలిపారు. పోలీస్ నియామక ప్రక్రియ అర్హత పరీక్ష రాసినటువంటి వారు అందరూ సోమవారం సాయంత్రం గం .4.00 ల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ విద్యా విభాగం నందు సంప్రదించాలని తెలిపారు.

# రైతన్నలపై ప్రభుత్వమే కాదు ప్రకృతి కూడా కన్నెర్ర



__*తిరుమలాయపాలెం,అక్టోబర్ 9, ప్రభాతవార్త :*__

ఆరుగాలం కష్టించి సాగు చేసే రైతన్న పై పాలక ప్రభుత్వమే కాదు... ప్రకృతి కూడా కన్నెర చేస్తుంది. మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు మిర్చి పతినత పంటలను అధిక మొత్తంలో సాగు చేయటం సాగువేసిన పంటను చేతికొచ్చే దశలో మార్కెట్‌కు పోతే దళారీలతో మోసపోవటం కాకుండా ప్రకృతి వైపరీతానయల వల్ల రైతు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతు సోదరులకు వర్షాలు ఆలస్యంగా కురిసి అప్పుడు ఇబ్బందులు పడ్డ రైతు ఆ తర్వాత అధిక వర్షాలతో పంటలు సాగు చేసిన రైతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్‌అన్నారు. మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో అధిక వర్షాలతో నష్టపోయిన మిర్చి తోటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల చిన్నచూపు చూస్తూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, అంతేగాక ప్రకృతి వైపరీత్యాల వల్ల అధిక వర్షాలతో చీడపీడల వల్ల పంటలు దెబ్బతిన్నాయని రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, హస్నాబాద్ గ్రామ కార్యదర్శి మాగి రామ్మూర్తి పార్టీ మండల నాయకులు మాగి లక్ష్మణ్, ఉప్పలయ్య, రాకేష్, వీరస్వామి, నగేష్, మల్లేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే కందాళ



__*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*__

మండల పరిధిలోని పలు గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ బాధిత కుటుంబాలకు ఆదివారం మండల పరిధిలోని 14గ్రామాల్లో 28మంది బాధజత కుటుంబాలకు ఆరినదక సాయంగా ఒక కుటుంబానికి రూ. 10వేలు చొప్పున 29స్థంబాలకు గాను రూ. 2లక్షల 90వేలు అందించారు. సుద్దవాగుతండాకు చెందిన టీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆర్మీ రవి తండ్రి బానోతు మాన్సింగ్ ఇటీవల మృతిచెందగా సుద్దవాగుతండాలో మాన్సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆర్మీ రవిని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా కందాళ విజయమ్మ మాట్లాడుతూ..... నియోజకవర్గంలో ఏ కుటుంబంలో ఆపద వచ్చిన ముందుండి నేనున్నానంటూ సహాయం చేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న ఎమ్మెల్యే కందాళను వచ్చే అంసెబ్లీ ఎన్నికలలో మళ్లీ దీవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోడా మంగీలాల్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు సర్పంచ్ దేవరం దేవేందర్‌రెడ్డి, బచ్చోడు సర్పంచ్ రామసహాయం, హరిత, అరవిందరెడ్డి, వంచర్ల అలివేలు మంగమ్మ, సత్యనారాయణరెడ్డి, బండ్ల విజయ, సురేష్, బానోత్ బిక్షంనాయక్, వీరబోయిన మౌనిక, పుల్లూరి యాకమ్మ, నాగరాజు,మోహినమ్మ, వెంకన్న, బాగ్యమ్మ, లక్ష్మీ, నర్సయ్య, హలవత్ జ్యోతి, శ్రీనివాస్, ఏనుకుంట తండా టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు రవినాయక్,పోలేపొంగు రామచంద్రు, కాకరవాయి ఉప సర్పంచ్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం





__*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :*__

మునుగోడులో సీపీఐ,సీపీఎం బలపరిచిన టీఆర్ఎస్ అభ్యరినద కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ప్రతి గ్రామంలో విశేష స్పందన ప్రజల ద్వారా వస్తుందని ఆయన గెలుపు ఎవరు ఆపలేరని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆయనను గెలిపిస్తాయని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ ఎలక్షన్‌లు వచ్చేసరికి ప్రజలను మభ్యపెట్టి లబ్దిపొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నిన మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, తిరుమలాయపాలెంమండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న, ఓరా రవి, వీరబోయిన శ్రీనివాస్, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, మీగడ శ్రీనివాస్, మల్లయ్య, ముదిగొండ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జినా! అంగడి బ్రిడ్జినా?

**- చిరువ్యాపారులకు పొంచి ఉన్న ప్రమాదం**
**- అధికారులు వేరే చోట స్థలాన్ని వ్యాపారులకు కేటాయించాలి**



__*మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:*__

గతంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న నాటి నుండి చుట్టప్రక్కల మండలాల రైతులు ప్రతి ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బజారు, పాత బజారు కలిపే రైల్వే అండర్ బ్రిడ్జి చిరు వ్యాపారులకు జీవనోపాధిగా మారింది. కురవి గేటు నుండి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైపు అలాగే రామమందిరం, మున్సిపల్ కార్యాలయం, రైల్వే స్టేషన్, బుక్క బజార్ ప్రాంతాల వైపు వాహనాలతో పాటు బాటసారులు వెళ్లాలంటే ఈ మార్గాల వైపు రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వెళ్లక తప్పదు. ఇలాంటి సమయంలో ఆకుకూరలు, టమాట, ఉల్లి, మిర్చి, వంకాయ, ఇతర పంటలకు సంబంధించిన మొక్కలను తీసుకువచ్చి చిరువ్యాపారులు అండర్ బ్రిడ్జి దగ్గర విక్రయాలు జరుపుకుంటున్నారు. ఇలా అనేక సంవత్సరాల నుండి కొనసాగుతుంది. వాహనదారుల వలన చిరు వ్యాపారులకు ప్రమాదం పొంచి ఉన్నది. ఇలా అనేక సార్లు సామాన్య ప్రజలతో పాటు చిరువ్యాపారులు వివిధ పత్రికలలో వార్తా కథనాలు వచ్చినప్పటికి ప్రజా ప్రతినిధులలో గాని, అధికారులలో గాని కనీసం ఏమాత్రం స్పందన రాకపోవడం బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అండర్ బ్రిడ్జిలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న రైతులకు అదే సమీపాన వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండే ప్రాంతాన్ని కేటాయిస్తే వారి జీవనోపాధిగా వీలు కలుగుతుం దని ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు ఒక్కసారి పునరాలోచన చేసి వారికను కూలమైన ఏర్పాట్లు చేయాలని, లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశముందని పేర్కొన్నారు




## దుర్గాప్రసాదుకు ఎంపి నామా నివాళి



__*నేలకొండపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*__

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ సోదరుడు శాఖమూరి దుర్గాప్రసాదు అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే గువ్వలగూడెం గ్రామంలోని శాఖమూరి దుర్గాప్రసాదు మృతదేహంను ఆదివారం ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, సత్తుపలి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు యుగంధర్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు దుర్గాప్రసాదు సోదరుడు శాఖమూరి రమేష్‌ను వారు పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, మంకెన వెంకటేశ్వరరావు, వెన్నపూసల సీతారాములు, కడియాల శ్రీనివాసరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, గెల్లా జగన్‌మోహన్‌రావు, వేముల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవాల్మీకి జయంతి వేడుకలు



__*నేలకొండపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*__

శ్రీవాల్మీకి జయంతి వేడుకలు ఆదివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. శ్రీవాల్మీకి చిత్రపటంకు ఎంపిపి వజ్జా రమ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కే.జమలారెడ్డి, సూపరిండెంట్ బండి భాస ్కర్ రావు, టైపిస్టు హుస్సేన్, వివిద గ్రామ పంచాయతీల కార్యదర్శులు, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌జోడో యాత్ర వాల్‌పోస్టర్‌లు విడుదల



__*నేలకొండపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*__

ఏఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతం కావాలని కోరుతూ టిపిసిసి మెంబర్, జిల్లా కాంగ్రేస్ నాయకుడు రాయల నాగేశ్వరరావు తయారు చేయించిన భారత్‌జోడో యాత్ర వాల్ పోస్టర్‌లను ఆదివారం నేలకొండపల్లిలోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రేస్ నాయకులు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రేస్ నాయకులు చిన్ననాయక్, సూరేపల్లి రవి, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, యాతాకుల శ్రీనాథ్, వంగూరి బాలాజీ, మేదరమెట్ల సతీష్, గట్టికొండ విజయ్, తిరుపతిరావు, నాగరాజు, సురేందర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# హరిత లక్ష్యం అభాసుపాలు

**-నాటకుండా వదిలేసిన హరితహారం మొక్కలు**
**-కుప్పలు తెప్పలుగా పడేసిన వైనం**
**-అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమా..?**

**ములకలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం లక్ష్యం మండలంలో అబాసుపాలైంది. కోట్లాది రూపాయలు వెచ్చించి పర్యావరణ పరిరక్షణ కోసం సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమాన్ని తీసుకువస్తే ములకలపల్లి మండలంలో ఆ లక్ష్యానికి సంబంధిత శాఖల అధికారులు తూట్లు పొడుస్తూ అభాసుపాలు చేస్తున్నారు. దీంతో నాటేందుకు తెచ్చిన హరితహారం మొక్కలు అటవీప్రాంతంలో కుప్పలు తెప్పలుగా పడి ఉండటంతో వాటిని చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.



**అటవీప్రాంతంలో కుప్పలు తెప్పలుగా హరితహారం మొక్కలు....**

ములకలపల్లి మండల పరిధిలోని కొత్త గంగారం అటవీ ప్రాంతంలో వేలాది మొక్కలు నాటకుండానే కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి. హరితహారంలో భాగంగా అధికారులు వాటిని నాటించాల్సి ఉండగా అలా వదిలేయడంతో ఆ మొక్కలు సైతం చనిపోయి కుప్పలుగా పడి ఉన్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోవడంతో పాటు కోట్లలో ఆదాయానికి గండిపడిందని పలువురు అధికారుల తీరుచూసి మండిపడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా...?**



నాటకుండా వదిలేసిన హరితహారం మొక్కలు కుప్పలుగా పడి చనిపోయి ఉండటంపై ఈ పాపం అధికారుల నిర్లక్ష్యానికి కారణంగా తెలుస్తోంది. ప్రభుత్వం ఒకపక్క హరితహారం కార్యక్రమాన్ని నిర్దిష్ట ప్రణాళికతో చేపడితే మండలంలో మాత్రం అధికారుల నిర్లక్ష్యానికి వైఫల్యంగా ఈ హరితహారం మొక్కలు నాటకుండానే చనిపోయి విగతజీవులగా ఉండటం పట్ల పలువురు అధికారుల తీరును చూసి ముక్కున వేలేసుకో వడంతో పాటు అసహనం సైతం వ్యక్తం చేస్తు న్నారు. ఏదేమైనా హరితలక్ష్యానికి తూట్లు పొడిచే సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.



## రామయ్య సేవలో హైకోర్టు న్యాయమూర్తి మాధవీదేవి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాధవిదేవీ కుటుంబసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈమెకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి బి.శివాజీ, దేవస్థాన పండితులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థాన ప్రాసిస్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.



## కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి జయంతి

**కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



రామాయణం అనే గొప్ప మహాకావ్యంతో అనుబంధాలను చాటి చెప్పిన మహర్షి వాల్మీకి అని జిల్లా అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు కొనియాడారు. కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోజరిగిన మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాల్మీకి బోయ కులంలో పుట్టి దొంగతనాలు చేస్తూ జీవనం కొనసాగించే వాడని, తను చేస్తున్న పని సరికాదని విజ్ఞత పెంచుకొని గొప్ప జ్ఞాని కాగలిగాడని అన్నారు. రామాయణం అనే మహాకావ్యంతో జీవన సంబంధాలను లోకానికి చాటారని, అంతటి గొప్ప మహర్షి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి సురేందర్, కలెక్టరేట్ ఏవో గన్యా, కొత్తగూడెం తహసీల్దార్ రామకృష్ణ, డి.వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు ముసలయ్య, మల్లెల రామనాథం, ఎం.కిషోర్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**
ఈ నెల 10వ తేదీన సోమవారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని, ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అందజేయాలని ఆయన సూచించారు.

## ఫిజిక్స్ అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

**పెనుబల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త**
పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న భౌతికశాస్త్రం (ఫిజిక్స్) అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అనిత ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భౌతికశాస్త్రం అధ్యాపక పోస్టు భర్తీ కొరకు స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యతనిస్తూ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పిజి)లో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండి, బోధనలో అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ బయోడేటా, సంబంధిత సర్టిఫికేట్లు జిరాక్స్ కాపీలను అక్టోబర్ 12వ తేదీలోపు కళాశాలల సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.



## నిత్యాన్నదానంకు భారీగా విరాళాలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి ఆదివారం భారీగా విరాళాలు సమకూరాయి. భద్రాచలంకు శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వై.ప్రవీణ్‌చౌదరి, సూర్యమురళీకుమారి దంపతులు రూ.1,00,116ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. దుగ్గిరాల శ్రీలక్ష్మి పేరున కుటుంబసభ్యులు రూ. 1,00,000ల విరాళం, అదేవిధంగా సింగంరెడ్డి హేమబిందు రూ.50,011ల విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. ముందుగా శ్రీస్వామి వారి దర్శనం చేసుకున్న వీరు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థాన ప్రాంగణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## కొనసాగుతున్న రిలే దీక్షలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గపహాడ్ మండ లంలోని గోదావరి వరద బాధిత గ్రామాలను పోల వరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ పరిహారం అందించాలని లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు ఆదివారంకు 52వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో ఆటో యూనియన్ అధ్యక్షులు చెన్న శ్రీను ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు ఎస్కే అన్వర్, ఎస్కే షరీఫ్, దేవరపల్లి దుర్గాప్రసాద్, మల్లె సందీప్, బాసిబోయిన సంతోష్‌కుమార్, పుట్టి వెంకటేశ్వరరావు, బాసిబోయిన అనిల్, దేశబోయిన పాపారావు, డేగల కిషోర్, కేసుపాక దుర్గాప్రసాద్, రాయల వెంకటేశ్వర్లు, పోలుకొండ ప్రభాకర్, ఎస్కే గౌస్యాభేగం, ముత్తమ్మ, భద్రం పాల్గొన్నారు.

# ఘనంగా శబరి స్మృతి యాత్ర



**-ఆకట్టుకున్న ఆదివాసీ గిరిజనుల కొమ్ము నృత్యం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఆదివారం శబరిస్మృతి యాత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తశబరి చిత్రపటంతో, ఉత్సవమూర్తులతో ఆదిమ జాతుల ఆధ్వర్యంలో, భక్తులతో సాంప్రదాయ కొమ్ము నృత్యాలతో, రేలా నృత్యాలతో నగర సంకీర్తనలలో భాగంగా భద్రాచలం పట్టణ పురవీధులలో తిరుగుతూ శబరి స్మృతియాత్ర ఘనంగా నిర్వహించారు. స్మృతియాత్ర అనంతరం ఉత్సవ మూర్తులను రామాలయంలోని చిత్రకూట మండపంలో వేంచేపు చేసి శ్రీస్వామి వారికి గిరిజనుల తీసుకుని వచ్చిన ప్రత్యేక పూలతో, పండ్లతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ .. ఆశ్వయుజం పౌర్ణమి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఈ శబరిస్మృతి యాత్ర జరుగుతుందని, ప్రతియేడు శబరి స్వగ్రామంలో నిర్వహించాల్సి న ఈ తంతు, ఇటీవల వచ్చిన గోదావరి వరదల రావడంతో రామరథం పర్యటించడానికి వీలుకాని కారణంగా ఆ గ్రామం నుండి భక్తులను, గ్రామస్తులను భద్రాచలం పట్టణానికి తీసుకుని వచ్చి వారికి సకాల ఏర్పాట్లు సమకూర్చి భద్రాద్రిలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని శ్రీస్వామి వారి సేవలో పాల్గొని తీర్థప్రసాద వితరణ గావించారు.




